జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :317 పేజీలు 8 వెల : 5 బుధవారం 06 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....


మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# దేశానికి ఆదర్శంగా పి-4 కార్యక్రమం

**పేదరిక నిర్మూలనలో అతిపెద్ద ముందడుగు**

**సాయం కోసం ఎవ్వరినీ బలవంతం చేయొద్దు**

**అధికారులకు సిఎం చంద్రబాబు సూచన**

అమరావతి:పేదరిక నిర్మూలనకు రాష్ట్రంలో చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమని చెప్పారు. సచివాలయంలో పీ-4 కార్యక్రమంపై మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 కార్యక్రమాన్ని ఈ నెల 19 నుంచి అమలు చేయాలని నిర్ణయించినట్లు- సీఎం తెలిపారు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదన్నారు. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. బంగారు కుటుంబాలకు కావాల్సింది భావోద్వేగాలతో కూడిన బంధం, చేయూత మాత్రమే. సీఎస్ఆర్ నిధులతో బిల్ గేట్స్‌తో పాటు- వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటు-ంబాలను ఆదుకోవడటమే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. బంగారు కుటు-ంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుంది. ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అన్నారు. మంచి కార్యక్రమాలు అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తారు. ప్రజల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. కొందరికి ఆర్థిక వనరులున్నా పేదల్ని ఆదుకోవడానికి మనసు రాదు. కొందరికి మనసు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించాలి. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే.. రేపు మార్గదర్శి అవ్వొచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు పీ-4 ద్వారా అదనపు సాయం అందుతుంది.

# ఇవిఎంలపై విశ్వసనీయత పోయింది



న్యూఢిల్లీ: భారతదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు . బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తుంది.



# స్మార్ట్ కార్డ్ తరహాలో రేషన్ కార్డు

**25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ**

**రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే యోచన**

**వయసుపైబడ్డ వృద్ధులకు, వికలాంగులకు ఇంటివద్దకే సరుకులు**

**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు- చెప్పారు. నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్ను అందిస్తున్నట్లు- తెలిపారు. మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు- మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు.

2లో..

# మామిడికాయలకు.. తలకాయలకు తేడా తెలియని వ్యక్తి

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి నిమ్మల**



విజయవాడ:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోతున్న నావ అని.. దానిని కాపాడుకోవడానికే ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆరాటమంతా అని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో కలియగ రాజకీయాలు నడుస్తున్నాయంటూ మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి రామానాయుడు కౌంటర్ ఇచ్చారు. మంగళవారం గుడ్లవల్లేరులో మంత్రి నిమ్మల రామానాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మామిడికాయలకు... తలకాయలకు తేడా తెలియని వ్యక్తి వైఎస్ జగన్ అని అభివర్ణించారు. వై నాట్ 175 లాంటిదే.. జగన్ 2.0 కూడా అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే మంచిని చెప్పాలని.. అంతేకానీ 2 కళ్లు పీకేస్తాం.. కాలు తీసేస్తాం... రప్పా రప్పా అంటూ నరికేస్తామంటే కుదురుతుందా అంటూ వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు.మద్యం కుంభకోణంలో జగన్ ముఠా లూటీ-ల సొమ్ము దొరకడంతో.. ఆయనలో ఆందోళన మొదలైందన్నారు. అదీకాక వైఎస్ జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని తెలిపారు. సంఘ విద్రోహ శక్తులు, ఉగ్రవాదుల మాదిరిగా వైఎస్ జగన్ ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. విధ్వంసం సృష్టించేందుకే.. పరామర్శల ముసుగులో వైఎస్ జగన్ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు.

# మరిన్ని సుంకాలు పెంచుతాం

**భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు**



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ట్రంప్ విధించిన 25 శాతం సుంకాల నిర్ణయం అమలులోకి వచ్చింది. 6వ తేదీ నుంచి భారతీయ సరుకులపై ఈ సుంకాల వసూళ్లు ఆరంభం అవుతాయి. అయితే మరోసారి ట్రంప్ సుంకాల పెంపు విషయంలో మరోసారి కఠిన నిర్ణయం తీసుకున్నారు. రానున్న 24 గంటల్లో భారత్‌పై సుంకాలను గణనీయంగా పెంచుతామని ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. ఆమెరికాకు భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని అన్నారు. అమెరికాతో భారత్ పెద్ద ఎత్తున వ్యాపారం నిర్వహిస్తుంది.. కానీ, అమెరికా మాత్రం భారత్‌తో వ్యాపారం చేయదని స్పష్టం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందని ఆక్రోశాన్ని వెళ్లగక్కారు.




2లో..

## బిజెపి వైపు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల చూపు

త్వరలోనే పార్టీలో చేరుతారని ప్రచారం



2లో..

## నగరంలో మరోమారు భారీ వర్షం

బంజారాహిల్స్, కూకట్‌పల్లిలో కుంగిన రోడ్డు

# మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



విజయవాడ:లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. ఇదే కేసులో అరెస్టయిన ఆయన.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ మద్యం స్కామ్‌కు సంబంధించి ముగ్గురు వ్యక్తులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఎక్కడా మిథున్ రెడ్డి పాత్ర ఉందని చెప్పలేదంటూ ఆయన తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే మిథున్ రెడ్డిని సిట్ కస్టడీకి ఇప్పటి వరకు కోరలేదని వారు తెలిపారు. లిక్కర్ స్కామ్ జరగలేదని.. ఈ కేసులో అసలు మిథున్ రెడ్డి పాత్ర లేదని ఏసీబీ కోర్టుకు వారు స్పష్టం చేశారు. దాంతో మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు.

# ఆరు లైన్ల రహదారిగా విజయవాడ హైవే



**కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి**

**తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయి కాదన్న కోమటిరెడ్డి**

న్యూఢిల్లీ: మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు- సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర గడ్కరీని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశ మయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నాం.. ప్లాన్స్ జరుగుతున్నాయన్నారు. పటౌడీ హౌస్ లో రెండు నెలల్లో పనులు మొదలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో అనుమతుల కోసం కొంత ఆలస్యం అవుతోందన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇప్పించే స్టేజ్ లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు. నేను ఢిల్లీకి రాలేదు. మంత్రి పదవి అడగలేదు అని స్పష్టం చేశారు.

తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల 30శాతం వేతన పెంపు డిమాండ్‌తో జరుగుతున్న సమ్మె వివాదంపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు బాధ్యతలు అప్పగించినట్లు- ఆయన తెలిపారు.

# నాగారం భూదాన్ భూములపై విచారణ



హైదరాబాద్: నాగారంలోని భూదాన్ భూములపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. కేసు ఉపసంహరించుకోవాలని పోలీసులు బెదిరిస్తున్నారని పిటిషనర్ రాములు కోర్టుకు తెలిపారు. కానిస్టేబుల్ కోర్టు ముందు హాజరుకావాలని న్యాయమూర్తి గత విచారణ సందర్భంగా ఆదేశించారు. దీంతో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మంగళవారం న్యాయమూర్తి ఎదుట విచారణ హాజరయ్యారు. సీఐ వెంకటేశ్వర్లు ఆదేశం మేరకు పిటిషనర్‌కు ఫోన్ చేశానని కానిస్టేబుల్ కోర్టుకు తెలిపారు. విలేజ్ హిస్టరీ రికార్డులో వివరాల నమోదు కోసం రాములుకు ఫోన్ చేసినట్టు– పేర్కొన్నారు. విత్‌డ్రా చేసుకోవాలని పిటిషనర్‌ను ఎందుకు బెదిరిస్తున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఫిర్యాదులు మరోసారి రావొద్దని ఉన్నత న్యాయస్థానం హెచ్చరించింది.

# అసెంబ్లీలో చర్చ పెడితే ఎండగడతాం: కెటిఆర్



న్యూఢిల్లీ:కాళేశ్వరం నివేదికలో మొత్తం గ్యాస్, ట్రాష్ మాత్రమే తప్ప అందులో ఏమీ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. 650 పేజీల పూర్తి నివేదిక ఎవరూ చదవక ముందే అడ్డమైన రోత వార్తలను రెండు పత్రికలు రాస్తున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 655 పేజీల కమిషన్ నివేదికను 60 పేజీలకు కుదించడంలోనే కాంగ్రెస్ భాగోతం అర్థమైందని విమర్శించారు. 600 పేజీల్లో వారికి ఇష్టమైనవి లేవు అని, ఆ 60 పేజీల్లో మాత్రమే వారికి ఇష్టమైనవి ఉన్నాయని, అందుకే వాటిని మాత్రమే బయటపెడుతున్నారని ఆరోపించారు. ఢిల్లీలో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన సమావేశానికి కెటిఆర్ నేతృత్వంలో ప్రతినిధి బృందం హాజరైంది. ఈ సమావేశంలో కెటిఆర్‌తో పాటు– రాజ్యసభ సభ్యులు కె.ఆర్ సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్ పాల్గొన్నారు. అనంతరం ఢిల్లీలో కెటిఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం నివేదికపై ప్రశ్నకు సమాధాన ఇస్తూ.. సాయంత్రం కమిషన్ రిపోర్ట్ వస్తే అర్ధరాత్రి ఆస్థాన మీడియాకు లీకులు ఇచ్చారని, తెల్లారి అబద్దాలను ప్రచారంలో పెట్టారని మండిపడ్డారు. దమ్ముంటే మొత్తం 655 పేజీల నివేదికను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకంగా కెసిఆర్‌పై, బిఆర్ఎస్‌పై కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని, అసెంబ్లీలో మైకులు కట్ చేయకుండా తమను అసెంబ్లీలో మాట్లాడనిస్తే ప్రభుత్వంతో ఫుట్‌బాల్ ఆడుకుంటామని అన్నారు. అసెంబ్లీలో తమ మైకులు కట్ చేయకుండా తమను మాట్లాడిస్తే ఎవరు నిజం చెబుతున్నారు... ఎవరు అబద్ధం చెపుతున్నారో తెలిసిపోతుందని, కాంగ్రెస్ పార్టీకీ దమ్ముందా.. అంటూ కెటిఆర్ సవాల్ విసిరారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణను పట్టించుకోని కాంగ్రెస్

**బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు**



పెద్దపల్లి: కాళేశ్వరం నివేదిక లీకులను పట్టించుకోమని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం నివేదిక పెట్టిన తర్వాతే స్పందిస్తామని, కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానిదా..కాంగ్రెస్‌దా అని చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. మొదటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బిజెపి చెబుతుందన్నారు. సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కానీ దీనిపై కాంగ్రెస్ వెనకడుగు వేసిందన్నారు. నిజాయితీగా,చిత్తశుద్ధితో విచారణ జరగాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని, బిసి జాబితాలో ముస్లింలను కలపొద్దని కాంగ్రెస్ ను కోరారు. కాంగ్రెస్ కు బిసిలపై ప్రేమ ఉంటే మహేశ్వర్ గౌడ్ ముఖ్యమంత్రిని చేయాలని రాంచందర్ రావు పలుమార్లు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

# బిజెపి వైపు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల చూపు

**త్వరలోనే పార్టీలో చేరుతారని ప్రచారం**

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో ఉక్కిరిబిక్కిరవుతున్న గులాబీ పార్టీకి మరో సంక్షోభం వచ్చి పడింది. ఆ పార్టీకి చెందిన పది మంది మాజీ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు రెడీ అవుతున్నారు. వీరిలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. వీరు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నట్టు– సంకేతాలు కూడా ఇచ్చారు. అయితే ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో చిక్కిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్దన్ రెడ్డి, రేగా కాంతారావు, పైలట్ రోహిత్ రెడ్డి కూడా పార్టీలో బీజేపీలో చేరబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. అదే విధంగా ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కీలక నేతలు బీజేపీ వైపు చూస్తున్నట్టు– సమాచారం. ఈ నెల 9న నలుగురు మాజీ ఎమ్మెల్యేలు ఢిల్లీలో బీజేపీ కీలక నేతల బీఎల్ సంతోష్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకొనేందుకు రెడీ అయిపోయారని సమాచారం. వీరిలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ఉన్నట్టు– తెలుస్తోంది. రెండో దఫాలో మరో ఆరుగురు బీజేపీలో చేరుతారని సమాచారం.

అయితే బీజేపీతో ఇప్పటికే చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో పాల్గొన్న నేతలంతా బీఎల్ సంతోష్‌తో మంతనాలు సాగించినట్టు తెలుస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మరో మాజీ ఎమ్మెల్యేతో పాటు– మరో ఇద్దరు కీలక నేతలు కారు దిగుతారని సమాచారం.

# స్మార్ట్ కార్డ్ తరహాలో రేషన్ కార్డు



విశాఖపట్నం: రాష్ట్రంలో మరింత కొత్తగా.. వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తామని విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

ఏటీ–ఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మ్యాపింగ్ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నట్లు– పేర్కొన్నారు. రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు– చెప్పారు. నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్ను అందిస్తున్నట్లు– తెలిపారు. మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు– మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు– చెప్పారు. నెలలో 15 రోజుల పాటు– రేషన్ సరుకులు అందజేస్తామని పేర్కొన్నారు. 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరుకులు అందిస్తామని వివరించారు. ఎండీయూ వాహనాలు తొలగింపు విషయంలో సుమారు రూ.200 కోట్లు నష్టం జరిగిన ముందుకు వెళ్ళామని నాందెడ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. దీపం పథకం ద్వారా ఫేజ్–1లో కోటి మందికి, ఫేజ్ 2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించినట్లు– తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు– తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెట్టినట్లు–, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చినట్లు– ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నెలలో 15 రోజుల పాటు– రేషన్ సరుకులు అందజేస్తున్నామని చెప్పారు. 65 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30 వరకు ఇంటివద్దే అందిస్తున్నామని వివరించారు. విశాఖపట్నం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో మంత్రి మాట్లాడారు. ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరుకులు అందజేసేందుకు సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్లాం. దీపం పథకం ద్వారా ఫేజ్–1లో కోటి మందికి ఫేజ్–2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించాం. ఫేజ్–3లో సాంకేతిక సమస్యలను అధిగమించి అర్హులందరికీ పథక ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటాం. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు– మా దృష్టికి వచ్చింది.



# నగరంలో మరోమారు భారీ వర్షం

**బంజారాహిల్స్, కూకట్‌పల్లిలో కుంగిన రోడ్లు**

హైదరాబాద్,: హైదరాబాద్ నగరంలో పలు చోట్ల మరోమారు భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్ లో రోడ్డు కుంగింది. అకస్మాత్తుగా రోడ్డు కుంగడంతో అటుగా వస్తున్న నీటి ట్యాంకర్ అందులో పడిపోయింది. ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్‌తోపాటు– క్లీనర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగానే రోడ్డు కుంగినట్లు అధికారులు చెబుతున్నారు. కుంగిన చోట రోడ్డు కింద నాలా పైప్‌లైన్ ఉన్నట్లు– గుర్తించారు. రహదారి కుంగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనాన్ని తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి కూకట్‌పల్లి జాతీయ రహదారిపై ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద ఉన్న మ్యాన్‌హోల్‌తో పాటు రోడ్డు కుంగింది. దీంతో రహదారిపై రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. అదే రహదారిపై ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. ఫలితంగా స్టేషన్ నుంచి వై జంక్షన్ వరకు మురుగు నీరు ప్రవహిస్తోంది.

# మునుగోడుకోసం అవసమైతే మళ్లీ రాజీనామా




నల్లగొండ: కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ప్రజల కోసం మళ్లీ రాజీనామాకైనా సిద్ధమేనని.. అవసరమైతే మునుగోడుకు మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తిత్వం నాది కాదని.. నాలాంటి వ్యక్తికి మంత్రి పదవి వస్తే ప్రజలకే మేలని అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఎల్బీనగర్ నుంచి పోటీ– చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ చేసినట్లు రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. రాజగోపాల్‌రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టుకుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాల నుకుకోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.

నేను ప్రభుత్వానికి ఏదైనా వ్యతిరేకంగా మాట్లాడితే మంత్రి పదవి రాలేదని మాట్లాడుతున్నానని అంటున్నారు. ఎల్బీనగర్ నుంచి పోటీ– చేస్తే మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం చెప్పినా కూడా మునుగోడు ప్రజల కోసం ఇక్కడ నుండే పోటీ– చేశానని చెప్పారు. పదవిని అడ్డుపెట్టుకుని కోట్లు సంపాదించే వాడికి పదవి కావాలి కానీ.. నాలాంటి వారికి ప్రజలే ముఖ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడే తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. ఆ తర్వాత ఎంపీ ఎన్నికల సమయంలోనూ అలాంటి హామీనే ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు గుర్తు చేశారు. పదవి ఇస్తారా.. ఇవ్వరా అనేది మీ ఇష్టం.. సీనియర్ నేతనే కాబట్టి మంత్రి పదవి ఆశించడంలో తప్పులేదంటూ మనసులో ఉన్నది చెప్పానని అన్నారు.

# ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

డెహ్రాడూన్:ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జలప్రవాహం విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదాపు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20–25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటు–న్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించి నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు– సమాచారం.

ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు– వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా బాధాకరమన్నారు. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నట్లు– తెలిపారు. బాధిత ప్రజలకు సాధ్యమైనంతగా అన్ని విధాలా సహాయం అందిస్తామన్నారు. అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు– తెలిపారు. మరోవైపు.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సీఎం ధామికి ఫోన్ చేసి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ధరాలీ ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రధాని మోదీ సంఘీభావం ప్రకటించారు. ముఖ్యమంత్రి పుష్కర్ ధామితో మాట్లాడి వివరాలు ఆరా తీసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయ బృందాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలీగ్రామం మెరుపు వరదలకు పూర్తిగా కొట్టుకు పోయింది. సముద్రం మీద పడిందా అన్న స్థాయిలో మేఘం వర్షించింది. దీంతో నీరు, అక్కడున్న మట్టి కలిసి భారీ ఎత్తున బురద వరద ధరాలిని కప్పేసింది. దీంతో ఇప్పుడు ఆ ప్రదేశం మరు భూమిని తలపిస్తోంది. చార్‌ధామ్ యాత్రికులు ఎక్కువగా ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. యాపిల్స్‌కు ప్రసిద్ధిగాంచిన ఉత్తరాఖండ్‌లోని హర్సిల్ లోయ ఇక్కడకు కేవలం 6 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఇది ఉత్తరాఖండ్‌లో మారుమూల ఉన్న అత్యంత రమ్యమైన ప్రదేశాల్లో ఒకటి. దీని సమీపం నుంచే భాగీరథి నది ప్రవహిస్తోంది. రిషికేశ్ నుంచి బయల్దేరి చంబా, ఉత్తరకాశీ, హర్సిల్ మీదుగా ఇక్కడికి వెళ్లవచ్చు. సముద్రమట్టానికి దాదాపు 2,680 మీటర్ల ఎత్తున ఈ ప్రదేశం ఉంది. ఇక్కడి నుంచి గంగోత్రి ధామ్ కేవలం 20 కిలోమీటర్ల దూరం. గ్రామం మధ్య నుంచి జాతీయ రహదారి వెళుతుంది. చార్‌ధామ్ సహా ఇతర తీర్థయాత్రల సీజన్‌లో ధరాలీ గ్రామానికి సందర్శకులు భారీ సంఖ్యలో వస్తుంటారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో లాడ్జిలు, అతిథి గృహాలున్నాయి. తక్కువ ధరలకే వసతి లభిస్తుండటంతో.. యాత్రికులు వీటి వైపు మొగ్గుచూపుతారు. ఇక్కడి నుంచి 32 కిలోమీటర్ల దూరంలో నీలాంగ్ లోయ ఉంది. భారత్–టిబెట్ మధ్య వ్యాపారం జరిగే పాత మార్గం ఇక్కడి నుంచి వెళుతుంది. ఇక్కడ రాత్రిళ్లు బస చేయడానికి అనుమతి లేదు. ఈ ప్రదేశాలను వీక్షించాలన్నా అటవీశాఖ అనుమతి ఉండాలి. ఇక ధరాలీ సమీపంలోని హర్సిల్ లోయలో భారీ విస్తీర్ణంలో యాపిల్ తోటలున్నాయి. చార్‌ధామ్ యాత్రికులు గంగోత్రికి వెళ్లే సమయంలో ఇక్కడ ఉండేందుకు ఇష్టపడతారు. కేదార్ తాల్ ప్రదేశానికి టెక్కింగ్‌కు వెళ్లేవారికి ఈ ప్రాంతం బేస్‌క్యాంప్‌గా ఉంటుంది. ధరాలీ గ్రామం సమీపంలోని ఖీర్‌గఢ్ నదీ పరివాహక ప్రదేశంలో భారీ వర్షం కారణంగా నీరు నిలిచింది. ఇది ఒక్కసారిగా ధరాలీ మార్కెట్ ప్రదేశంపై విరుచుకుపడింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటు–చేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టు–కుపోయాయి.

అతి తక్కువ సమయంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం నమోదు కావడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ముఖ్యంగా గంటలోపు 20 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో 10 సెంటీ–మీటర్లకు పైగా వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటు–ంటారు. ఇక 5 సెంటీ–మీటర్ల కంటే తక్కువ ఉంటే వాటిని మినీ క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటాం. ఇటు–వంటి వర్షాలు సాధారణంగా పర్వతాలు, కొండ ప్రదేశాల్లో కురుస్తుంటాయి. ముఖ్యంగా హిమాలయాల్లో తరచూ వీటిని చూడొచ్చు. భారీ ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీసే ఈ క్లౌడ్‌బరస్ట్‌లు గతంలోనూ చోటు చేసుకొన్నాయి.

# పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

హైదరాబాద్: పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం–విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి. నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి. మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పానని వెంకయ్యనాయుడు అన్నారు. భాష విషయంలో నాయకుల తీరు మారాలని వెంకయ్యనాయుడు సూచించారు. సీనియర్ సంపాదకులు ఐ.వెంకట్రావు రాసిన విలీనం–విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. విలీనం – విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని నేటితరం యువత తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పరిపాలన, విజ్ఞానం, వారి గురించి అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పుకొచ్చారు. పత్రికా సమాజానికి దర్పణం లాంటిదని... ఈ సమాజంలో ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని ఆకాంక్షించారు. మనం వ్యూస్ కోసం న్యూస్ చేయకూడదని.. దానికోసమే కాలమ్స్ ఉన్నాయని, రాసుకోవడానికి అందులో వాళ్ల అభిప్రాయాలు చెప్పొచ్చని పేర్కొన్నారు. భాష విషయంలో రాజకీయ నాయకులు చాలా హుందాగా ప్రవర్తించాలని సూచించారు. చాలా మంది జర్నలిస్టులు కొత్తగా యూట్యూబ్‌లో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని.. పాత్రికేయంలో భాష చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు వెంకయ్యనాయుడు. తన జీవితంలో రెండు సార్లు కంటతడి పెట్టానని గుర్తుచేసుకున్నారు. ఒకటి తన అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు... తాను తన అమ్మను చూడలేదని భావోద్వేగానికి గురయ్యారు. రెండోది పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి తనను ఉప రాష్ట్రపతిగా చేసినప్పుడు...తనకు రాజకీయాల్లో నుంచి వైదొలగడం ఇష్టం లేదని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు తాను బీజేపీ ఆఫీస్‌కు పోలేదని వెల్లడించారు. తాను ఉప రాష్ట్రపతిగా దిగిపోయిన నాటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ ఆఫీస్ గుమ్మం తొక్కలేదని చెప్పుకొచ్చారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్డ్ అయ్యాక యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

**తీర్మానాన్ని ఆమోదించిన రాజ్యసభ**

న్యూఢిల్లీ: ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభలో ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు కింద అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి పాలన పొడగించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపి వేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు– స్వీకరిస్తుంది.

# ఈనెల 12వ తేదీన విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

**ఉదయం న్యూస్ వనపర్తి జిల్లా**



ఆగస్టు 12 తారీకు జరుగు విశ్వకర్మ మహా పాదయాత్ర జయప్రదం చేయండి ఈరోజు ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ఖమ్మం బోనకల్ రోడ్డు లోని జయశంకర్ కూడలిలో ఉన్న జయశంకర్ సార్ విగ్రహం వద్ద విశ్వకర్మ జేఏసీ మహా పాదయాత్ర గోడ ప్రతి ఆవిష్కరణ జరిగింది విశ్వకర్మ జేఏసీ ఆగస్టు 12 న ఉదయం 8 గంటలకు హైదరాబాద్ ఎల్బీనగర్ ,శ్రీకాంతాచారి విగ్రహం నుండి అసెంబ్లీ దగ్గర ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు జరుగు విశ్వకర్మ మహా పాదయాత్రను జయప్రదం చేయాలని విశ్వకర్మ జేఏసీ చైర్మన్ శ్రీరాయబండి పాండురంగ చారి పోస్టర్ ఆవిష్కరణ, కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నటువంటి సమాజంలో మొదటగా పేర్కొన వలసింది విశ్వకర్మ సమాజం కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా విశ్వకర్మ సమాజానికి సామాజిక ఆర్థిక రాజకీయ సంఘాల్లో సము చితమైన, న్యాయమైన వాటాను కల్పించాలని విశ్వకర్మ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని, పాలకమండలి ఏర్పాటు చేయాలని, నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అసెంబ్లీ ప్రాంగణంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేయాలని, ట్యాంక్బండ్ మీద శ్రీకాంత్ చారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రకారం విశ్వకర్మ సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం వార్డ్ నెంబర్ స్థాయి నుంచి మొదలుకుంటే జెడ్పిటిసి, ఎంపీటీసీ, జెడ్పీ చైర్మన్ మరియు నామినేటెడ్ పదవులు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆగస్టు 12 తారీకు జరుగు మహా పాదయాత్ర కార్యక్రమానికి విశ్వకర్మ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా అద్దంకి ఉపేంద్రచారి, తునికిపాటి పూర్ణచందర్ రావు,సిద్ధి శ్రీనివాస్, పాలడుగు నాగేశ్వరావు వ్యవహరించారు. పాల్గొన్నవారి పేర్లు. పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక నాయకులు పొడగంటి రాంబాబు, గౌరోజు. నరసింహాచారి. బాణాల.వీరబ్రహ్మాచారి, కార్పెంటర్స్ అసోసియే ప్రెసిడెంట్ ఖమ్మం పాలడుగు. మురళీ నాగేష్. మరోజు. భీష్మ చారి, శ్రీరామోజు.యాదగిరిచారి. దాసరోజు రవి, బాణాల.వీరబ్రమ్మచారి, మడుపు. శ్రీనివాస్.

దోనోజు పాపయ్య చారి కార్పెంటర్స్ జేఏసీ నాయకులు ఖమ్మం రాబర్త్ నగర్ 58వ డివిజన్ విశ్వకర్మ ఐక్యవేదిక సభ్యులు అధ్యక్షులు కందుకూరి శంకర్ సెక్రటరీ కన్నెగంటి కృష్ణమాచారి గౌరవ అధ్యక్షులు వీరండి విశ్వనాథ చారి కన్నెగంటి శంకర్ కందుకూరి వెంకన్న చారి పాలకి వెంకటాచారి కన్నెగంటి రామాచారి పాలడుగు కనకాచారి సరికొండ వెంకటేశ్వర్లు చారి,బాణాల.వెంకటేశ్వర్లు, సోమ, రామ్మూర్తి, నాయకులు పాల్గొన్నారు.

## నులి పురుగులను నిర్మూలిద్దాం ...డాక్టర్ శ్రీలక్ష్మి



**మద్దికేర:ఉదయం న్యూస్:**

జాతీయ బాలస్వస్థ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 12వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి,నులి పురుగులను నిర్మూలించాలని మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ శ్రీలక్ష్మి ఆశాడే కార్యక్రమం సందర్భంగా ఆశ కార్యకర్తలకు సూచనలు అందజేశారు.అల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను ఒకటి నుంచి 19 సంవత్సరముల పిల్లలకు కొరికి నమిలి మింగించాలని తెలిపారు.నులి పురుగుల నుండి రక్షణకు వారానికి ఒకసారి గోళ్లను కత్తిరించుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహార పదార్థాలపై మూతలు మూయాలని,భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. అనంతరం ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఆగస్టు మాసంలో నిర్వహించే తల్లిపాల వారోత్సవాలపై తల్లులకు వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ధనలక్ష్మి,మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా,ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,సూర్యనారాయణ,ఆశా కార్యకర్తలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాత మీటర్‌ఏ ముద్దు స్మార్ట్ మీటర్ వద్దు విద్యుత్తు కార్యాలయం ముందు ప్రజా సంఘాలు ధర్నా

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



. ఎమ్మిగనూరు పట్టణంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని విద్యుత్తు కార్యాలయం ముందు ప్రజా ఐక్యవేదిక ఆధ్వర్యంలో విద్యుత్తు కార్యాలయం ముట్టడి స్మార్ట్ మీటర్లు రద్దు చేయకపోతే మరో విద్యుత్ పోరాటం చేస్తాం ప్రజా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ ప్రభుత్వాలకు హెచ్చరిక ప్రజా ఐక్యవేదిక రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు ఎమ్మిగనూరు డి ఈ విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ఐక్యవేదిక నాయకులు ఎస్ రాజు బి రాముడు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ప్రజా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ మరియు తాలూకా నాయకులు సత్యన్నా అని గణేష్ తిమ్మన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి 32 వేల కోట్ల రూపాయలు ప్రజల నుండి ఆర్థిక దోపిడీ చేశారని అదే క్రమంలో ఎన్నికల ముందు సభలలో ప్రస్తుత సీఎం గారు చంద్రబాబునాయుడు గారు ఐటీ శాఖ మంత్రి లోకేష్ గారు జగనన్న ప్రజలపై విద్యుత్ ఛార్జీలు బాదుడే బాదుడు అని ప్రచారం చేసి స్మార్ట్ మీటర్లు పెడితే పగల గొట్టమని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు ప్రజలకు ఇచ్చిన హామీలు నేటికీ కూటమి ప్రభుత్వం వచ్చి 13 మాసాలు అవుతున్న స్మార్ట్ మీటర్ల గురించి పట్టించుకోవడంలేదని తెలిపారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆదాని కంపెనీతో ఒప్పందం చేసుకున్న స్మార్ట్ మీటర్లను కూటమి ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని అలాగే వాణిజ్య షాపులకు బిగించిన స్మార్ట్ మీటర్లను తొలగించాలని అలాగే కరెంటు బిల్లు కాక సర్దుబాటు చార్జీలు వసూలు చేసిన వాటిని తిరిగి ప్రజలకు చెల్లించాలని డిమాండ్ చేశారు ప్రస్తుతము స్మార్ట్ మీటర్లు వల్ల ప్రజలకు ఆర్థిక భారం పడుతుందని కేవలం ఉచితంగా ఇస్తామని ప్రజల్లో మోసం చేశారని కానీ స్మార్ట్ మీటర్ల క్యాటగిరి రేట్లు ఉదయం ఒక రేటు మధ్యాహ్నం ఒక రేటు సాయంకాలం ఒక రేటు ఎండాకాలం ఒక రేటు వర్షాకాలం ఒక రేటు చలికాలం ఒక రేటు ఈ పేర్లతో కూటమి ప్రభుత్వం ప్రజల నుండి వేలకోట్ల రూపాయలు దోపిడీ చేయడానికి సమ్మెత్తమవుతుందని తెలిపారు స్మార్ట్ మీటర్లు రద్దు చేయకపోతే మరో విద్యుత్ పోరాటానికి ప్రజలు ప్రజాసంఘాలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు 2000 సంవత్సరములో జరిగిన విద్యుత్ పోరాటాన్ని స్ఫూర్తి తీసుకొని ప్రజల మద్దతుతో కూటమి ప్రభుత్వంపై నరేంద్ర మోడీ ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజా ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు డిమాండ్లు తక్షణమే ఆదాని సమస్త తో స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి సర్దుబాటు చార్జీలు ఇతర చార్జీలను వసూలు చేయకూడదు నాలుగు సంవత్సరాల నుండి అదనపు చార్జీలతో వసూలు చేసిన డబ్బులను ప్రజలకు తిరిగి చెల్లించాలి

ఈ డిమాండ్ల పత్రము విద్యుత్తు డి ఈ గారికి నాగేంద్ర ప్రసాద్ గారికి ఇవ్వడం జరిగింది విద్యుత్తు ధర్నా కార్యక్రమంలో ప్రజా ఐక్యవేదిక నాయకులు ఎం సత్తన్న కే అనీఫ్ బి కాలప్ప కే ప్రసాద్ సి హనుమంతు ఎం గణేష్ ఎస్ తిమ్మన్న బాలరాజు అబ్దుల్ రమేష్ జయన్న కృష్ణ కాజా భాష రాజా రమేష్ ఉస్మాని ఆంటోనీ ఏ సురేష్ జె నాగరాజు చిన్ని ప్రసాద్ బాబు ఆమోష్ బి ఏసోబు రామన్న మరియు ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు

## మండల నూతన ప్రెస్ కమిటీ అధ్యక్షునిగా గోవిందు ఎన్నిక



**నందవరం(ఉదయం న్యూస్)**

మండల నూతన ప్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఏ.గోవిందు ఎన్నికయ్యారు.మంగళవారం మండల విలేకరులు సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో గోవిందును అధ్యక్షనుగా ఏకపక్షంగా ఎన్నుకోవడం జరిగింది.ఉపాధ్యక్షులుగా డి.విశ్వనాథ్,ప్రధాన కార్యదర్శి బి. కుమార్,ఉప కార్యదర్శి హనుమంతు,ట్రెజరరి భీమన్న,సలహాదారులు ఉరుకుందును ఎన్నుకోవడం జరిగింది.సభ్యులు భీమశేఖర్,శివరాం,ఖలీల్,నాగేష్,రంగన్న ఉన్నారు.ఈ సందర్భంగా సీనియర్ విలేకరి ఉరుకుంద మాట్లాడారు.మండలంలోని విలేకరుల ఐకమత్యం కొరకే కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి ఒక్క విలేఖరి కమిటీ నిబంధనల ప్రకారము వ్యవహరించాలని తెలిపారు.నా మీద నమ్మకముతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఆయనను విలేకరులు శాలువ,పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కన్నడనాట అత్యాచార కాండ !



ధర్మస్థలి....ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసి పోయాయి. ముఖ్యంగా కర్నాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధ్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికీ ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించినా అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అవసరం. ఇలాంటి దగుల్బాజీల పాపం పండి జైలు శిక్ష పడింది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కూడా నేతలు స్పందించలేదు. ప్రజల్వల్ తీర్పును స్వాగతించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది.

మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి

గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు.

కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన

దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ-ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు.

# స్మార్ట్ మీటర్లను మా ఇళ్లకు బిగించవద్దు



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 05 :**

**వామపక్ష, కార్మిక, రైతు కూలీల ధర్నా కార్యక్రమం**

**విద్యుత్ కార్యాలయం సచివాలయంలో వినతి పత్రాలు**

స్మార్ట్ మీటర్ లను మా ఇళ్లకు బిగించవద్దు అని కోరుతూ పిడుగురాళ్ల పట్నంలోని గాంధీనగర్ సచివాలయం వద్ద మరియు కొండమోడు కరెంట్ ఆఫీస్ ఏడిఈ ఆఫీస్ వద్ద వామపక్ష కార్మిక ,రైతు, కూలి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం సంబంధిత అధికారులకు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యుత్ అదానీ కంపెనీకి అప్పజెప్పడం అంటే కార్పొరేట్లకు దోచి పెట్టడమేనని వారు విమర్శించారు. దీనిలో భాగంగానే అదాని కంపెనీ స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని మొదలుపెట్టిందని, మొట్టమొదట రైతులు దీన్ని వ్యతిరేకిస్తే ప్రతిపక్షంలో ఉన్న టిడిపి పార్టీ నాయకుడు నారా లోకేష్ వాటిని పగలగొట్టండని పిలుపునిచ్చారని, నేడు చాప క్రింద నీరు లాస్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని, ప్రజలు అడ్డుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికే సర్చార్జీలు ,కస్టమ్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలతో15 వేల కోట్ల రూపాయలు భారం పడుతుందని ,మూలికే నక్కపై తాటికాయ పడినట్లుగా ఈ స్మార్ట్ మీటర్ల వలన మీటర్ ఖరీదు 10వేల నుంచి 17 వేలు భారం పడుతుందని, ప్రజల నుంచి నెలవారి బిల్లులు వసూలు చేస్తారని అదేవిధంగా ప్రజలు ఎక్కువగా కాల్చుకునే టైంలో ఎక్కువ రేటు, గంట, గంటకు రేటు నిర్ణయిస్తుందని, అదేవిధంగా సెల్ఫోన్ రీఛార్జ్ వేసుకునే విధంగా కరెంట్ మీటర్ కూడా ఆన్లైన్లో బిల్లు చెల్లించాలని, ఎప్పుడైతే బ్యాలెన్స్ లేదా అప్పుడు అర్ధరాత్రి కూడ కరెంటు ఆగిపోతుందని అన్నారు. అదేవిధంగా విద్యుత్తు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని కావున అభద్రత కలిగిన ఈ స్మార్ట్ మీటర్లు బిగించడాని. వ్యతిరేకించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ పిడుగురాళ్ల మండల శాఖ కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, సిఐటియు నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు బత్తుల వెంకటేశ్వర్లు, దీకొండ వెంకటేశ్వర్లు, షేక్ బాబు, ఎస్ సంపత్ కృష్ణ, వెంకయ్య, ఏ ఎఫ్ టు యు (న్యూ) నాయకులు కొండారెడ్డి చెన్నయ్య, అనిల్ అనిల్ కుమార్, ఆంజనేయులు, కొండలు, గౌస్య, జాన్ బి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# సమగ్ర సస్యరక్షణతోనే పంటలలో అధిక దిగుబడి సాధించవచ్చు

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



మంగళవారం:- పత్తికొండ మండలంలో చిన్నహుల్తి మరియు జుటూరు గ్రామాలలో జిల్లా వనరుల కేంద్రం కర్నూలు నుండి వచ్చిన సహాయ సంచాలకులు వేదమని గారు పత్తికొండ మండలం మండల వ్యవసాయ అధికారి ఏ వెంకటరాముడు గారి అధ్యక్షతన మంగళవారం రోజున చిన్న హుల్తి మరియు జుటూరు గ్రామాలలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది %ాణాూ% వేదమని గారు మాట్లాడుతూ సాధారణంగా రైతులు విచక్షణ రహితంగా ఎరువులు పురుగుమందులను వాడడం ద్వారా అనేకమైన పురుగులు తెగుళ్లు వ్యాప్తి చెందుతున్నాయి కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలో మాత్రమే వేసుకోవాలి కానీ రైతులు పైపాటుగా కూడా వేయడం వలన పెట్టుబడి ఖర్చులు పెరగడమే కాకుండా పురుగులు తెగుళ్లు ఉద్ధి కూడా ఎక్కువగా ఉన్నది కాబట్టి కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలో వేసుకోవాలి వివిధ పంటల వారిగా సిఫార్సు చేసిన యూరియా పొటాష్ చెరువులను దుక్కిలో పాటు పైపాటుగా వేసుకోవాలి. పత్తి పంటలో రసం పిలిచే పురుగులు గమనించినట్లయితే పసుపు నీలం రంగు జిగురు ఆటలను ఎకరాకు 25 నుంచి 30 ఏర్పాటు చేసుకోవలెను పంట తొలిదశలో వేప నూనె పిచికారి చేసుకోవాలి. వేరుశనగ ఊడలు దిగే దశలో జిప్సం ఎకరాకు 200 కేజీలు వేసుకుంటే గింజ పెరుగుదల నూనె శాతం దిగుబడి బాగా పెరుగుతుంది అని తెలియజేశారు గులాబీ రంగు పురుగులను గమనించడానికి ఎకరాకు పది నుంచి 15 లింగాకర్షక బుట్టలను పెట్టుకోవాలి. అలాగే మండల వ్యవసాయ అధికారి ఏ వెంకటరాముడు మాట్లాడుతూ అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉంది ఎవరు కూడా యూరియా కొరత ఉందని ఆందోళన చెందాల్సిన పనిలేదు

అలాగే ప్రతి రైతుకు సాగు చేసిన పంటలను పంట నమోదు తప్పనిసరి చేసుకోవాలి దిగుబడి ఆధారంగా పండించే పంటలైన కంది జొన్న సజ్జ రాగి కొర్ర ఆముదం ఉల్లి మొదలగు పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించుటకు ఆగస్టు 14 వరకు పొడిగించడం అయినది వాతావరణ బీమా కింద ఉన్న వేరుశనగ పత్తికి సంబంధించిన ప్రీమియం బ్యాంకులలో చెల్లించుటకు ఆగస్టు 15 వరకు అవకాశం ఉన్నది కావున రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేస్తున్నాను. అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ డబ్బులు ఖాతాలో జమ కానటువంటి వారు %చీూజ×% లింక్ మీ యొక్క అకౌంటు %×చీూజ-ు×ు%ఉంటే డబ్బులు మీ అకౌంట్ కి చేరవు కావున దయచేసి మీ అకౌంట్ యొక్క వివరాలను బ్యాంకులో సరి చేసుకొని ఉంచుకోగలరు మీరు అన్ని వివరాలు కరెక్ట్ గా ఉండి డబ్బులు పొందకపోతే సమీప రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి మీ యొక్క సమస్యని తెలుసుకోవచ్చును

అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ డబ్బులు ఖాతాలో జమ కానటువంటి వారు %చీూజ×% లింక్ మీ యొక్క అకౌంటు %×చీూజ-ు×ు%ఉంటే డబ్బులు మీ అకౌంట్ కి చేరవు కావున దయచేసి మీ అకౌంట్ యొక్క వివరాలను బ్యాంకులో సరి చేసుకొని ఉంచుకోగలరు మీరు అన్ని వివరాలు కరెక్ట్ గా ఉండి డబ్బులు పొందకపోతే సమీప రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి మీ యొక్క సమస్యని తెలుసుకోవచ్చును ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనాథ్ రైతుసేవకేంద్రం సిబ్బంది రంగాచారి రాధాబాయి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

## డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



రాష్ట్రంలో ఈనెల 15వ తేదీ శ్రీ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని డీసీసీబీడిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.సమర్థంగా పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నాం.రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సీటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం .6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు ఉచిత ప్రయాణం కోసం రూ.1,950 కోట్ల వ్యయం అవుతుంది .3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు సీఎం ఆదేశించారని తెలిపారు వచ్చే రెండేళ్లలో 1400 ఎలక్ట్రిక్ బస్సులో కొనుగోలు చేస్తాం.మహిళలు ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్‌కార్డు ఏదొకటి చూపించాలి .డ్రైవర్లు, మెకానిక్‌ల నియామకాలు రెండ్రోజుల్లో చేపడతాం .ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపడతామని తెలిపారు.స్త్రీ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు.సమర్థంగా పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నాం.రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సీటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం .6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు ఉచిత ప్రయాణం కోసం రూ.1,950 కోట్ల వ్యయం అవుతుంది 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు సీఎంరాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు .పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సీటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చునుని తెలిపారు మహిళలు ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డు ప్రయాణ సమయంలో వెంట తెచ్చుకోవాలని సూర్య నారాయణరెడ్డి కోరారు

# పోలీసుఅధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శిస్తూ నేరాలను అరికట్టాలి జిల్లా ఎస్పీ

**ఉదయం న్యూస్ వనపర్తి**



బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశంలో అన్ని పోలీస్టేషన్లు మరియు ఇతర కార్యాలయాల పనితీరుపై, అన్ని రకాల నేరాల హెచ్చుతగ్గులపై సమీక్షించిన ఎస్పి గత సంవత్సరంతో పోలిస్తే ఏ నేరాలు పెరిగాయో వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపైనా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును, కేసుల చేదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న ఆరు నెలల్లో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి, సిఐలు తమ పరిధిలో ఉండే పోలీస్టేషన్లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్సైలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా మహిళల భద్రతే లక్ష్యంగా పని చేయాలని మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ,ఎలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర నియంత్రణలో బాగంగా బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాల న్నారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని అన్నారు.

రానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్.ఐ లు, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. మండపాల్లో డిజె ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించార

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదు అయన వ్యక్తులు, భూతగాదాల విషయంలో, పాత కక్షలు మనసులో పెట్టుకుని నేరాలు చేసేవారిని మరియు నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని అన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు పై నిఘా ఉంచాలి.

జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి పోలీసు అధికారుల సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, %PDS%

రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి కేసులు చేయాలని ఎస్పీ సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి.

జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు.. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబదిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ వీర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట ఇంచార్జ్ సిఐ, నరేష్ , ఆత్మకూరు సీఐ, శివకుమార్, సిసిఎస్ సీఐ, రవిపాల్ మరియు ఎస్.ఐ లు,%DCRB%, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలి

విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలి రాజనగర్ దగ్గర ఎస్ ఎస్ ట్యాంక్ కు ప్రత్యేకంగా కరెంటు లైన్ వేయాలి

## ప్రజా సంఘాల ఐక్యవేదిక

**కౌతాళం ఉదయం న్యూస్::**



ప్రజలకు భారంగా మారే విద్యుత్ మీటర్స్ రద్దు చేయాలని, ప్రజలపై విద్యుత్ చార్జీల బారాలను తగ్గించాలని, రాజ్ నగర్ దగ్గర ఎస్-ఎస్ ట్యాంకు ప్రత్యేకంగా విద్యుత్ లైన్ వేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు నిరసన తెలిపారు. రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్న ఆధ్వర్యంలో నిర్వహించరు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, రైతు కూలీ సంఘం నాయకులు జగదీష్, నాగేంద్రప్ప మాట్లాడుతూ ప్రజలకు భారంగా మారే స్మార్ట్ మీటర్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లను పగలగొట్టమని కూటమి ప్రభుత్వం నేతలు అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్లను స్వీట్లుగా మారాయా, అని స్మార్ట్ గా మారాయా అని వారు ఎద్దేవా చేశారు . ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలు అధికారంలోకి రాగానే మాట మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.విద్యుత్ సంస్కరణల జోలికి వెళ్తే కూటమి ప్రభుత్వానికి గతంలో పట్టిన గతి పడుతుందని వారు హెచ్చరించారు.

స్మార్ట్ మీటర్ల వల్ల రాత్రి ఒక రేటు ,ఉదయం ఒక రేటు, వేసవికాలంలో ఒక రేటు, చలికాలంలో ఒక రేటు ఈ విధంగా విద్యుత్ వినియోగాన్ని బట్టి రేటు మార్చడం ,ముందే రీఛార్జ్ చేసుకుని వాడుకోవాల్సిన దుర్భర పరిస్థితి ఈ స్మార్ట్ మీటర్లు తీసుకొస్తాయని, అలాగే స్మార్ట్ మీటర్ల ఖర్చు కూడా ప్రభుత్వం చార్జీలో వసూలు చేసినట్లుగా కరెంట్ బిల్లులో కలిపి ప్రజలు కట్టే విధంగా ప్రభుత్వం ఆదానితో ఒప్పందం కుదుర్చుకున్నారని వారు తెలిపారు.

వెంటనే ట్రూ ఆప్ పేరుతో విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయడం మానుకోవాలని ,స్మార్ట్ మీటర్లను ఎట్టి పరిస్థితుల్లో పెట్టకుండా రద్దు చేయాలని డిమాండ్ చేసినారు.కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామాంజనేయులు, నారాయణప్ప, వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సత్యప్ప, వీరేష్, కెవిపిఎస్ నాయకులు చిన్న మారయ్య ,తాయప్ప, ఆదాం, బసవ రైతు కూలీ సంఘం నాయకులు రమేష్, వీరేష్, ఈరన్న ,ఆలం భాష తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్ ఏపీ డీజీపీ హరీష్ కుమార్

**మంగళగిరి, ఉదయం న్యూస్, ఆగస్టు 05 :**



ఏపీలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు రాష్ట్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ నెల 10 వరకు డ్రంకెన్ డ్రైవ్, 11 నుంచి 17 వరకు హై స్పీడ్, 18 నుంచి 24 వరకు హెల్మెట్ లేకుండా చేసే ప్రయాణాలపై డ్రైవ్లు చేపడతామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి 31 వరకు బ్లాక్ స్పాట్లను గుర్తించేందుకు డ్రైవ్ చేపట్టనున్నారు.



# రాతన గ్రామ ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి.

**తుగ్గలి:ఉదయం న్యూస్:** తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామం నడిబొడ్డులో ఉన్న బెంగళూరు - మంత్రాలయం ప్రధాన రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు, జిల్లా నాయకులు వీరశేఖర్,సీనియర్ నాయకులు రంగారెడ్డి,నాయకులు సురేంద్ర,రమేష్,మధు తో కూడిన సిపిఎం ప్రతినిధి బృందం రాతన గ్రామ నడిబొడ్డున గుంతగా మారిన రోడ్డును స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించి, అక్కడే నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం మధ్యలో ఉన్న ప్రధానమైన రహదారి అడుగు లోతు గుంతపడినా కూడా అధికారులు ఎలాంటి చలనం లేకుండా ఉన్నారన్నారు.పత్తికొండ నుండి గుత్తికి వెళ్లే భారీ వాహనాలు ఈ రోడ్డు వెంట వెళ్తూ ఎప్పుడు కింద పడతాయో అనే భయంతో ప్రజలు ఉంటున్నారన్నారు. వర్షం వస్తే గుంత నుండి ద్విచక్ర వాహనాలు,పాదాచారులు నిత్యం ప్రమాదానికి గురికావాల్సి వస్తుందన్నారు.రోడ్ల నిర్మాణానికి నిధులు వచ్చాయని చెప్తున్న అధికారులు ప్రధాన రహదారిలో గుంతలు పూడ్చడంలో ఎందుకు విఫలమవుతున్నారని వారు విమర్శించారు. దీనిపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఆర్ అండ్ బి మరియు రెవెన్యూ అధికారుల ద్వారా పరిశీలింప చేయించి రహదారిలో ఉన్న గుంతలను పూడిపించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాతన గ్రామ ప్రజలు,వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ గుర్తింపు హాజరు నమోదు శాతం పెంచాలి:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్లు, మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు మోడల్ స్కూళ్లలో ముఖ గుర్తింపు హాజరు నమోదు శాతం పెంచాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు 85 శాతానికి తగ్గకుండా ఉండాలని, క్రమం తప్పకుండా బడికి వచ్చేలా చూడాలని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థుల హాజరు శాతాన్ని తెలియజేయాలని, రోజు పిల్లల్ని పంపించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో కల్పించిన అన్ని సౌకర్యాలు వినియోగంలో ఉండాలని, నిరుపయోగంగా ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేజీబీవీ, మోడల్ స్కూళ్ల హాస్టళ్లలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని ఆదేశించారు. హరిత విద్యాలయ రిజిస్ట్రేషన్లలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూలో కారం, నూనె మసాలా వంటి వాటిని నిర్ణీత మోతాదుకు మించి

వాడొద్దని అన్నారు. మండల విద్యాధికారులు జిల్లాలోని పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలను తరచూ సందర్శిస్తూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అమలు తీరును, నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలల్లో గదులను ఖాళీగా ఉంచరాదని, రీడింగ్, డైనింగ్, లైబ్రరీ తదితర అవసరాల కోసం వినియోగించుకోవాలని అన్నారు. గదులు, కల్పించిన సౌకర్యాలు నిరుపయోగంగా

ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యలో చదవడం, రాయడం, బేస్ లైన్ ఫలితాల నమోదు వంటి ఆన్లైన్ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తెలంగాణ భవన్ లో జరిగిన

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**







ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది.కాళేశ్వరం నిర్మాణం చేపట్టాకానే రైతులకు సాగునీరు వచ్చింది కేసీఆర్ ప్రభుత్వంలో అర్హులైన వారికి11రకాల పెన్షన్ ను పెంచి ఇచ్చారు.కాంగ్రెస్ అధికారంలోకి రెండు ఏండ్లు అయిన ప్రజలకు ఒరగబెట్టింది ఏం లేదువచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ సంఘటితమై అన్ని స్థానాలు గెలుపొందాలి.గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.

కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళేశ్వరం, కేసీఆర్ కుటుంబం పై సోషల్ మీడియాలో దుస్పచారం చేస్తున్నారు. ఎప్పుడూ ఈ ప్రభుత్వం పీడా పోతుందని ఏ నలుగురు చర్చిస్తున్నారు

కేసీఆర్ సీఎం గా ఉన్నపుడు రాష్ట్రం సుభిక్షంగా ఉంది.రేవంత్ రెడ్డి మాట్లాడిన ప్రతిసారి కేసీఆర్, హరీష్ రావు లను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలో భూముల ధరలు పెరుగుతే కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పడిపోయాయి,హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితేల సతీష్ గారు మాట్లాడుతూ.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్ని అబద్ధాలు మాట్లాడారుహరీష్ రావు ప్రజెంటేషన్ తరవాత కాళేశ్వరం ప్రాజెక్టు విలువ తెలిసింది.కేసీఆర్ ఎంతో కష్టపడి ఇంటింటికీ త్రాగునీరు ప్రతి ఎకరానికి సాగునీరు అందించారువచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ మట్టి కలిపేస్తాం.ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్ట్ ను బి ఆర్ ఎస్ హయంలో 90శాతం పనులను పూర్తి చేశాం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నుండి నేటి వరకు గౌరవెల్లి ప్రాజెక్ట్ నుండి ఒక్క ఎకరం నీరు అందించలేదు.

ఉదయం న్యూస్



# బద్వేల్ లో పత్రికా విలేకరుల నిరసన

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




రాష్ట్ర వ్యాప్త జర్నలిస్ట్ కోరికల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో బద్వేల్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆర్డీవో ఆఫీస్ లోని ఏవో భారతిగారికి వినతిపత్రం సమర్పించారువర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ మంజూరు చేయడం సహా పలు స వ స్య ల ను పరిష్కరించాలి..జర్నలిస్టులకు అక్రిడేషన్లు జారీ జాప్యం చేయడం వల్ల అనేక సదుపాయాలను కోల్పోతున్నారని 2019లో 23 వేల మంది జర్నలిస్టులు అక్రిడేషన్లు తీసుకోగా 2019 నుండి 24 మధ్య అడ్డగోలు నిబంధనలతో 9వేలకు కుదించారని అక్రిడేషన్ల గడువు పదేపదే పొడిగిస్తూ ఉండటం వల్ల జర్నలిస్టులు హెల్త్ కార్డు పొందే అవకాశాన్ని కోల్పోతున్నారని కూటమి ప్రభుత్వం హామీ మేరకు అడ్డగోలు నియమాలను సవరించి అక్రిడేషన్లు మంజూరు చేయాలి..రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డుల లోటుపాట్లను సవరించి ప్రయోజనకరంగా డబ్ల్యూ జె హెచ్ పథకం వర్తింపజేయాలి..జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమాచార శాఖ, ఆరోగ్య హెల్త్ కేర్ ట్రస్ట్ ,జర్నలిస్టు సంఘాలకు త్రైపాక్షిక పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.. జర్నలిస్టుల విశ్రాంత జీవితాన్ని గౌరవప్రదంగా గడపడానికి వీలుగా పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పథకాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించాలి..జర్నలిస్టులకు 2016లో ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని వెంటనే పునః ప్రారంభించాలి.. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్ల స్థలాలను ,పట్టాలను వెంటనే మంజూరు చేయాలి.. అక్రిడేషన్ కమిటీలో రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను యూనియన్లకు ప్రాధాన్యం ఇవ్వాలి..తదితర డిమాండ్లతో బద్వేల్ ప్రింటర్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఏవో భారతి గారికి వినతి పత్రాన్ని సమర్పించారు.. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గం నాయకులువెంకటేష్ .,సుదర్శన్ రెడ్డి, జానీ, కిషోర్ ,మహ టీవీ వెంకటేష్ ,మోహన్ ,అనీల్ ,రఘు ,హుస్సేన్, ప్రసాద్,ఆర్ టి వి కిషోర్, బిగ్ టీవీరాజు, రవి, ప్రజాశక్తి రాజు,శేఖర , నరసింహ తరులు పాల్గొన్నారు.

# మాతా శిశు కేంద్రం క్రిటికల్ కేర్ బ్లాక్ సందర్శించిన

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ విభాగాన్ని, మాత శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. ఇక్కడ అందుతున్న వైద్య సేవలను, పలు సౌకర్యాలను పరిశీలించారు. క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు, వార్డులు, ఆపరేషన్ థియేటర్ ఇతర బ్లాక్ లను సందర్శించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ. క్రిటికల్ కేర్ విభాగం నిర్వహణకు అవసరమైన ఆక్సిజన్ లైన్ సమకూర్చుకోవాలని, అవసరమున్న ఇతర సౌకర్యాలు, మరిన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల సేవలను మరింత విస్తృతం చేసేందుకు వైద్యులను, ఇతర సిబ్బందిని సర్దుబాటు తీసుకోవాలని అన్నారు.

మాతా శిశు విభాగంలో సౌకర్యాలు: కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ ఓపి విభాగం, స్కానింగ్ గదిని పరిశీలించారు. గర్భిణీలతో మాట్లాడి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీకి టీఫా పరీక్ష తప్పనిసరి అని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని గర్భిణీలకు తెలిపారు. ఓపి విభాగంలో ఉక్కపోత వల్ల గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వెంటనే వీలైనన్ని ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, వెంటిలేషన్ ఉండేలా చూడాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో షెడ్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. చెప్పులు విడిచేందుకు ప్రత్యేక ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీనా పాల్గొన్నారు.

# వీడిన హత్య కేసు మిస్టరీ వివాహేతర సంబంధమే హత్యకు కారణం

**పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




కరీంనగర్ నగర శివారులోని బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద రైల్వే ట్రాక్ పక్కన జరిగిన హత్య కేసు మిస్టరీని కరీంనగర్ రూరల్ పోలీసులు ఛేదించారు. ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.ఘటన వివరాలు:

జులై 29న సుభాష్ నగర్ కు చెందిన ఐలవేణి సంపత్, రైల్వే ట్రాక్ పక్కన అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. గ్రంథాలయంలో స్వీపర్‌గా పనిచేసిన సంపత్, తన కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా మృతుడి భార్య ఐలవేణి రమాదేవి పై అనుమానం రావడంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు.

పోలీసుల దర్యాప్తులో వెల్లడైన సంచలన విషయాలు:

రమాదేవికి కిసాన్ నగర్ కు చెందిన కర్రె రాజయ్య తో వివాహేతర సంబంధం ఉంది. భర్త సంపత్ మద్యానికి బానిస కావడంతో తరచూ రమాదేవిని కొట్టేవాడు. దీంతో విసిగిపోయిన రమాదేవి, రాజయ్య, తన దూరపు బంధువైన కీసరి శ్రీనివాస్ ఖాదర్ గూడెం, లతో కలిసి సంపత్‌ను హత్య చేయాలని ప్లాన్ వేసింది. ప్లాన్ ప్రకారం, రాజయ్య, శ్రీనివాస్ కలిసి సంపత్‌ను బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్దకు రమ్మని చెప్పి, అక్కడ మద్యం తాగారు. సంపత్ పూర్తిగా మత్తులోకి వెళ్లిన తర్వాత, రమాదేవి ఫోన్ చేసి అతడిని చంపమని చెప్పింది. రమాదేవి ఆదేశాల మేరకు రాజయ్య, శ్రీనివాస్ తమ వెంట తెచ్చుకున్న గడ్డి మందు హెర్బిసైడ్, ను సంపత్ చెవిలో పోసి హత్య చేశారు. సంపత్ చనిపోయాడని నిర్ధారించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత, రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్ ముగ్గురు కలిసి సంపత్ కోసం వెతుకుతున్నట్లు నటించారు. చివరికి సంపత్ మృతదేహం ఉన్న ప్రాంతాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు.

అరెస్ట్ అయిన నిందితులు:

కర్రె రాజయ్య, రాజు, రాజన్న, కిసాన్ నగర్

కీసరి శ్రీనివాస్ ఖాదర్ గూడెం

ఐలవేణి రమాదేవి బుట్టి రాజారాం కాలనీ మృతుడి భార్య,

హత్యకు ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లు, మూడు సెల్ ఫోన్లను, మద్యం బాటిళ్లు , గడ్డి మందు హెర్బిసైడ్, డబ్బాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన కరీంనగర్ రూరల్ పోలీసులు, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై లు తాంద్ర నరేష్, లక్ష్మా రెడ్డి మరియు వారి బృందాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

# నిజమైన భారతీయుడివేనా రాహుల్ కు సుప్రీంకోర్టు ప్రశ్న

**న్యూఢిల్లీ ఉదయం న్యూస్**



రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది నిజమైన భారతీయుడివి అయితే ఇలాంటి వ్యాఖ్యలు చేయరని మండిపడింది. గతంలో రాహుల్ చైనా సైన్యం 2,000 చ.కి.మీ. భారత భూభాగాన్ని ఆక్రమించిందని, 20 మంది భారత సైనికులను చంపిందని, అరుణాచల్ ప్రదేశ్‌లో జవాన్లపై దాడి చేసిందని ఆరోపించారు. ఈ ఆరోపణలు దేశాన్ని కించ పరిచేలా ఉన్నాయని అన్నీ అసత్య ఆరోపణలేనని బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ రిటైర్డ్ డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సైన్యాన్ని నిరుత్సాహపరిచేందుకు, ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా చేశారని ఆరోపించారు. ఈ పిటిషన్‌పై ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ సమన్లను అలహాబాద్ హైకోర్టులో రాహుల్ సవాల్ చేశారు. అలహాబాద్ హైకోర్టు ట్రయల్ కోర్టు జారీ చేసిన సమన్లను కొట్టివేయడానికి నిరాకరించింది. దాంతో సుప్రీంను ఆశ్రయించారు.

ఈ పిటిషన్ పై విచారణలో జస్టిస్ దీపాంకర్ దత్తా, ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం, రాహుల్ గాంధీ మాటల ఎంపిక మ, ప్రజా వేదికను ఉపయోగించిన తీరును తప్పుపట్టింది. జాతీయ భద్రత వంటి సున్నితమైన అంశాలను పార్లమెంటులో చర్చించాలని, మీడియా లేదా సోషల్ మీడియాలో కాదని పేర్కొంది. నిజమైన భారతీయులు ఇలా చేయరని స్పష్టం చేసింది.

అయితే ఈ అంశంలో రాహుల్ గాంధీపై తదుపరి విచారణను నిలిపివేస్తూ హైకోర్టు స్టే ఇచ్చింది. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది.




# రైతుల ప్రయోజనం కొరకే పొలం పిలుస్తోంది కార్యక్రమం ... ఏవో సురేష్ యాదవ్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

రైతుల ప్రయోజనం కొరకే రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్ తెలియజేశారు.మంగళవారం రోజున మండల పరిధిలోని గల గిరిగెట్ల గ్రామం నందు వ్యవసాయ శాఖ అధికారులు రైతుల ఆధ్వర్యంలో పోలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్ రైతులకు పంట సాగులో తీసుకోవలసిన మెలకువలను గురించి వారికి వివరించారు.అదేవిధంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పలు సూచనలను మరియు సలహాలను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు లక్ష్మీ నారాయణ,మల్లేష్,మాజీ సర్పంచ్ మడ్డి పుల్లన్న,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నగర్ లోని బస్తి దావఖానను

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు.**

**సిద్ధిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



అటెండెన్స్, ఓ పి రిజిస్టర్, లీవ్ లెటర్ లు వెరిఫై చేశారు. రోజుకి 60 నుండి 80 మధ్యలో పేషంట్ లు వస్తారని స్టాఫ్ నర్సు బాలమణి తెలిపారు. మెడిసిన్ అందుబాటులో ఉందా, సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని పరికరాలు ఉన్నాయని ఆరా తీశారు. రిజిస్టర్ లో కంప్లైంట్ రాసి సమయం ఉదయం 9.45 అయిన కూడా డ్యూటీ డాక్టర్ గైర్హాజరుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ ఎచ్ ఓ కీ తెలిపారు. కాలు గాయంతో దవాఖానాకి వచ్చిన రోగితో మాట్లాడుతూ.. వైద్యం ఎలా చేస్తున్నారు, డాక్టర్ అందుబాటులో ఉంటారా ప్రశ్నించగా వైద్యం బాగానే చేస్తున్నారని అందుబాటులో ఉంటారని రోగి కలెక్టర్ కి తెలిపారు. ఎలాంటి వ్యాధికైనా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేసుకోవాలని ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని తప్పనిసరిగా వాడుకోవాలని సూచించారు.

# సరైన సమయానికి బస్సు లేక చదువుకు దూరం అవుతున్న విద్యార్థులు

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



ఆదోని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ మాట్లాడుతూ ఆదోని నుంచి పత్తికొండ అదేవిధంగా పత్తికొండనుంచి ఆదోనికి నడిపేటువంటి ఆర్టీసీ బస్సులను విద్యార్థులకు సరైన సమయానికి నడపాలని అఖిల భారత విద్యార్థి సమైక్యా %ూ×ూఖీ% కోరుతున్నాం లేని సమయంలో విద్యార్థుల సమర్పించుకుని ఆర్టీసీ బస్ డిపో ముట్టడిస్తామని తెలియజేయడమైనది ఆర్టీసీ నిర్లక్ష్యం వల్ల చదువుకు దూరం విద్యార్థులు బస్సు పాస్ ను మాత్రం సరైన సమయానికి కట్టించుకుంటున్నారు కానీ విద్యార్థులు మాత్రం సరైన సమయానికి బస్సులు నడపడం లేదు బస్సులు లేక బస్సు సేవలు సకాలంలో నడవకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు సకాలంలో బస్సు సేవలు అందించాలని ఆర్‌టిసి అధికారులను కోరారు. విద్యార్థుల చదువుకు భంగం కలిగించే విధంగా బస్సు సేవలు నిర్వహించడం సరికాదని చెప్పారు. ఈ సమస్య పట్ల ఆర్‌టిసి అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో రవాణా సౌకర్యాలు కీలక పాత్ర పోషిస్తాయని గుర్తు చేశారు.

# కోసిగి మండలంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి, అలాగే సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి.....

**అనంతరం వాల్మీకి సర్కిల్ దగ్గర %DSF% ఆధ్వర్యంలో ధర్నా**

**కర్నూలు జిల్లా( ఉదయం న్యూస్)**




డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ వినోద్ మాట్లాడుతూ.... కోసిగి మండలంలో విద్యారంగ సమస్యల పరిష్కరించాలని అలాగే హాస్టల్లో నెలకొన్న సమస్యలు కూడా పరిష్కరించాలి అదనంగా కోసిగి ప్రాంతంలో అదనంగా హాస్టల్ ఏర్పాటు చేయాలి అలాగే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.. వెనుకబడినటువంటి ఈ ప్రాంతంలో సీజనల్ హాస్టల్స్ గురుకుల పాఠశాలలు అలాగే కేజీబీవీ పాఠశాలలు ఏర్పాటు చేయాలని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము... అలాగే విద్యార్థుల హక్కులను హరించే జీవోను తక్షణమే రద్దు చేయాలి. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం కాబట్టి తక్షణమే ఇచ్చినటువంటి సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులు రవి కిరణ్ అబ్రహం నరసింహులు విష్ణు తేజ్ పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి..

**- ఇళ్ళస్థలాలు కూడా వెంటనే ఇవ్వాలి**

**- ఆగస్టు 5న జర్నలిస్టుల డిమాండ్స్ డే**



కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా అర్హులైన జర్నలిస్టులకు నేటికి లికొత్త అక్రిడేషన్లు ఇవ్వలేదని, మూడు నెలలకు ఒక్క సారి పొడిగిస్తూ వస్తూనే ఉందని, ఈ సారి పొడిగించకుండా కొత్త లిఅక్రిడేషన్లు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) శ్రీశైలం లినియోజకవర్గం కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు కమతం కృష్ణ ,యస్ సైపుద్దీన, ప్రచార కార్యదర్శి వహీద్, కార్యవర్గ సభ్యులు శీను, సురేష్,సీనియర్ పాత్రికేయులు సుబ్బారెడ్డి, ఏపీయుడబ్ల్యుజే జిల్లా నాయకులు రవికుమార్, చంద్రయ్య, డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు 5వ తేదీన మంగళవారం జర్నలిస్టులు డిమాండ్స్ డే నురాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో నాగజ్యోతి వినతి పత్రాన్ని ఇచ్చారు. వారు మీడియాతో మాట్లాడారు. లికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందని ఆశించామున్నారు.

# ఏపీయూడబ్ల్యూజే పిడుగురాళ్ల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దారు జె. మధుబాబు కు వినతిపత్రం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 05 :**



జర్నలిస్ట్ డిమాండ్ డే సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఏపీయూడబ్ల్యూజే పిడుగురాళ్ల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసిల్దార్ జె. మధుబాబు కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, నూతన అక్రిడేషన్లు మంజూరు, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, కోవిడ్ మృతుల కుటుంబాలకు పరిహారం తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గుత్తా పేరయ్య, కార్యదర్శి, షేక్ రంజాన్ వలి, ట్రెజరర్ చిన్నా తోపాటు, ఐజేయు మాజీ సభ్యులు మల్లెం శెట్టి లక్ష్మణరావు, జిల్లా యూనియన్ నాయకులు కొమ్మా మహేష్, సీనియర్ జర్నలిస్ట్ షేక్ కరీముల్లా, గుదే నరసింహారావు,

గోళ్ళ నెమలిరెడ్డి, సైదాచారి,దీకొండ. రామారావు, షేక్ బాషా, కమిటీ సభ్యులు మధుబాబు, నాగేంద్రరావు, శ్రీనివాస నాయక్, యరగాని ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఆగస్టు 05 :**




నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం నరసరావుపేట మండలంలోని గోనేపూడి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులతో సరదాగా ముచ్చటించి, వారికి సరదాగా పాఠాలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడుతూ, తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వ సహాయం వారి కుటుంబాలకు అందిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పర్యటన ద్వారా విద్యార్థులతో సమీపంగా సంభాషించిన ఎమ్మెల్యే, విద్యా మరియు సంక్షేమ పథకాలపై అవగాహన పెంచేందుకు తన నిబద్ధతను వ్యక్తం చేశారు.

# సాంకేతిక నైపుణ్యంతోనే అపార అవకాశాలు

**రాయచోటి ఆగస్టు 05: (ఉదయం ప్రతినిధి)**




అన్నమయ్య జిల్లా, రాయచోటి: శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మొదటి సంవత్సరం బీ.టెక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డా. పి. శంకర్ గారు విద్యార్థులను ఉద్దేశించి విలువైన సూచనలు అందించారు. అధ్యయన కాలం మొత్తం విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావం, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రాజెక్టుల రూపకల్పనలో నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పరిశోధనల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూగత 24 సంవత్సరాలుగా ఈ సంస్థ సాంకేతిక విద్యలో నూతన ప్రథమాలను నెలకొల్పింది. %చీూూజ దీ%ం గ్రేడ్, అటానమస్ హోదా కలిగిన ఈ కళాశాల, తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకు నాణ్యమైన విద్యను అందిస్తోంది. స్మార్ట్ హ్యాకతాన్ వంటి టెక్నికల్ ఈవెంట్ల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరుచుకుంటున్నారు. విద్యార్థుల కోసం పరిశ్రమలకు అనుగుణంగా కోడింగ్, ప్రోగ్రామింగ్ శిక్షణలు ఇవ్వడమే కాక, శిక్షణ సంస్థలతో భాగస్వామ్యం ద్వారా 100% ప్లేస్‌మెంట్లకు అవకాశాలు కల్పిస్తున్నాం..అకాడమిక్ మరియు నాన్-అకాడమిక్ ప్రతిభ గల విద్యార్థులకు గుర్తింపుగా జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ హీరా రాజ్‌పుత్ మాట్లాడుతూ:సామాజిక మాధ్యమాల బానిసలుగా కాకుండా, విలువలతో కూడిన విద్యను అభ్యసించి, లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా. వి. వెంకటరమణ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ హెడ్ డా. ఎన్. నాగేంద్ర, ఇతర శాఖాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యారంభానికి మార్గదర్శకంగా నిలిచిన ఈ కార్యక్రమం ప్రశంసలు అందుకుంది.

జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ను సన్మానిస్తున్న ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపక బృందం

# ఈనెల 12వ తేదీన విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

**ఉదయం న్యూస్ వనపర్తి జిల్లా**

> మేం ఎంతో మాకు అంత వాటా కావాల్సిందే
> జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేయాలి.
> విశ్వబ్రాహ్మణసహకార సొసైటీ కార్పొరేషన్ లో నిధులు కేటాయించి పాలక మండలి ఏర్పాటు చేయాలి
> మార్వాడి గుజరాతి రాజస్థాన్ వ్యాపారాలను తెలంగాణలో రద్దు చేయాలి
> ఖమ్మం జిల్లా నుండి వేలాదిగా పాదయాత్రలో పాల్గొనాలి
> రాయబండి పాండురంగాచారి చైర్మన్ విశ్వకర్మ జేఏసీ

ఆగస్టు 12 తారీకు జరుగు విశ్వకర్మ మహా పాదయాత్ర జయప్రదం చేయండి

ఈరోజు ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ఖమ్మం బోనకల్ రోడ్డు లోని జయశంకర్ కూడలిలో ఉన్న జయశంకర్ సార్ విగ్రహం వద్ద విశ్వకర్మ జేఏసీ మహా పాదయాత్ర గోడ ప్రతి ఆవిష్కరణ జరిగింది విశ్వకర్మ జేఏసీ ఆగస్టు 12 న ఉదయం 8 గంటలకు హైదరాబాద్ ఎల్బీనగర్ ,శ్రీకాంతాచారి విగ్రహం నుండి అసెంబ్లీ దగ్గర ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు జరుగు విశ్వకర్మ మహా పాదయాత్రను జయప్రదం చేయాలని విశ్వకర్మ జేఏసీ చైర్మన్ శ్రీరాయబండి పాండురంగ చారి పోస్టర్ ఆవిష్కరణ, కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నటువంటి సమాజంలో మొదటగా పేర్కొన వలసింది విశ్వకర్మ సమాజం కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా విశ్వకర్మ సమాజానికి సామాజిక ఆర్థిక రాజకీయ సంఘాల్లో సమ చితమైన, న్యాయమైన వాటాను కల్పించాలని విశ్వకర్మ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని, పాలకమండలి ఏర్పాటు చేయాలని, నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అసెంబ్లీ ప్రాంగణంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేయాలని, ట్యాంక్బండ్ మీద శ్రీకాంత్ చారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రకారం విశ్వకర్మ సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం వార్డ్ నెంబర్ స్థాయి నుంచి మొదలుకుంటే జెడ్పిటిసి, ఎంపీటీసీ, జెడ్పీ చైర్మన్ మరియు నామినేటెడ్ పదవులు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆగస్టు 12 తారీకు జరుగు మహా పాదయాత్ర కార్యక్రమానికి విశ్వకర్మ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా అద్దంకి ఉపేంద్రచారి, తునికిపాటి పూర్ణచందర్ రావు,సిద్ధి శ్రీనివాస్, పాలడుగు నాగేశ్వరావు వ్యవహరించారు. పాల్గొన్నవారి పేర్లు. పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక నాయకులు పొడగంటి రాంబాబు, గౌరోజు.నరసింహాచారి. బాణాల.వీరబ్రహ్మాచారి, కార్పెంటర్స్ అసోసియే ప్రెసిడెంట్ ఖమ్మంపాలడుగు. మురళీ నాగేష్. మరోజు. భీష్మ చారి, శ్రీరామోజు.యాదగిరిచారి.దాసరోజు రవి, బాణాల.వీరబ్రమ్మచారి, మడుపు. శ్రీనివాస్. దోనోజు పాపయ్య చారి కార్పెంటర్స్ జేఏసీ నాయకులు ఖమ్మం రాబర్ట్ నగర్ 58వ డివిజన్ విశ్వకర్మ ఐక్యవేదిక సభ్యులు అధ్యక్షులు కందుకూరి శంకర్ సెక్రటరీ కన్నెగంటి కృష్ణమాచారి గౌరవ అధ్యక్షులు వీరండి విశ్వనాథ చారి కన్నెగంటి శంకర్ కందుకూరి వెంకన్న చారి పాలకి వెంకటాచారి కన్నెగంటి రామాచారి పాలడుగు కనకాచారి సరికొండ వెంకటేశ్వర్లు చారి,బాణాల.వెంకటేశ్వర్లు, సోమ, రామ్మూర్తి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు

లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

లోక కల్యాణార్థం పంచమఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించారు. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించారు. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి.

కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి.

కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపిస్తున్నారు.



# అమరావతి లో 250 ఎకరాల్లో కల్చర్ డిస్ట్రిక్ట్.!

**అమరావతి, ఉదయం న్యూస్**

ఎపి రాజధాని అమరావతిలో రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా 250 ఎకరాల్లో కల్చర్ డిస్ట్రిక్ట్ ను ఏర్పాటు చేయాలని చంద్రబాబు సర్కార్ భావిస్తోంది. సింగపూర్ కు చెందిన సుర్బానా-జురాంగ్ రూపొందించిన అమరావతి బృహత్ ప్రణాళిక మాస్టర్లాప్లాన్,లో కృష్ణానదీ తీరంలో కల్చర్ డిస్ట్రిక్ట్ను ప్రతిపాదించారు. దీనికి సీఎం చంద్రబబాబు ఆమోద ముద్ర వేసినట్లు సమాచారం.

# జగిత్యాలలో 1611 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు

**రూ.52 కోట్లు నిధుల విడుదలకు సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజ్ఞప్తి**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జగిత్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు 2008లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని సేకరించి 4,000 మందికి ఇల్లు మంజూరు చేయగా, అందులో రెండు వేల ఇళ్లను తొలగించి గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టగా వివిధ దశలో అర్థాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కావలసిన నిధుల మంజూరు కి గాను గతంలో సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేయగా, కలెక్టర్ ను నివేదిక కోరగా,

ఇళ్ల నిర్మాణానికి రూ.52 కోట్లు అవసరమవుతాయని నివేదిక సమర్పించగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కలిసి 1611 ఇళ్ల నిర్మాణాల పూర్తి చేసేందుకు 52 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి,

వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.

# దివ్యాంగులు, వయోవృద్ధులు సహాయ పరికరాలను సద్వినియోగపరుచుకోవాలి బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దివ్యాంగులు, వయోవృద్ధులు కోసం సహాయ పరికరాలను సద్వినియోగపరుచుకోవాలని బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పోరుమామిళ్ల ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో కలసపాడు, పోరుమామిళ్ల, అవధూత కాశినాయన మండలం అర్హులైన వారు హాజరుకాగా ముఖ్యఅతిథిగా బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సహాయ పరికరాలను అందిస్తుందని వాటిడి ప్రతి ఒక్కరూ అర్హులైన వారు సద్వినియోగపరచుకోవాలన్నారు. ఇప్పటికే 1100 మంది దరఖాస్తు చేసుకున్నారని ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే బద్వేల్ పార్టీ కార్యాలయంలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. వాటిని కడప కలెక్టరేట్లో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి పర్సనల్ పిఏ బిజివేముల రాజశేఖర్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసులపై మరోసారి మండిపడ్డ హైకోర్టు.!




**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

పాడి కౌశిక్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

పోలీసులు ఏ సెక్షన్లు పెట్టాలో ఫిర్యాదుదారులే చెబుతారా అంటూ ఆగ్రహం,

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై ఆరు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు.

ఐపీసీ సెక్షన్ 504 శాంతి భద్రతలకు విఘాతం, 505 2, విద్వేషం రేకెత్తించడం, సెక్షన్ 500 పరువు నష్టం, కింద పాడి కౌశిక్ రెడ్డి పై కేసులు పెట్టాలని ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుల ఆధారంగా ఏకపక్షంగా, రాజకీయ దురుద్దేశంతో కేసులు నమోదు చేశారని వాదనలు వినిపించిన కౌశిక్ రెడ్డి తరపు లాయర్.

ఒక నిర్దిష్ట చట్టంలోని నిబంధన కింద నేరాన్ని నమోదు చేయాలని పోలీసు అధికారిని ఫిర్యాదుదారుడు ఎలా ఆదేశించగలడని.. ఒకే తరహా అభియోగంపై ఒకే కేసు ఉండాలన్న సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని మండిపడ్డ హైకోర్టు..

# వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

**వామపక్ష పార్టీలు సిపిఐ,సిపిఎం.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం పార్టీ నాయకులు మంగళవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని విద్యుత్ ఉపకేంద్రం ఎదుట ధర్నాను నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి సయ్యద్ సుల్తాన్,సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు,రైతు సంఘం నాయకులు విద్యుత్ ఉపగేంద్రం ఎదుట గల బెంగళూరు-మంత్రాలయం ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించిప్రధాన రహదారును దిగ్బంధించారు. ఈ ధర్నాతో రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై స్మార్ట్ మీటర్ల భారాన్ని వేయకూడదని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేసి ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల పై దీనిపై ప్రభుత్వం స్పందించకుంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమేష్,చదువుల కాశీ,బాబు,పీర,హనుమంతు,మా భాష, మద్దిలేటి,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లకు మౌలికవసతులు కల్పించాలి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో శివన్న నగర్ మరియు మైనారిటీ కాలనీలో ఏర్పాటు చేసిన టిడ్కో ఇళ్లను అర్హులైన పేదలకు పంచి, కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం. కాసింవలి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ టిట్కో కాలనీలో ముళ్ళ పొదలను తొలగించాలని, తాగునీటి సౌకర్యం మరియు రహదారి సౌకర్యం విద్యుత్ సౌకర్యం ,కల్పించాలని కోరారు. అర్హులైన పేద ప్రజలందరికీ టిడ్కో ఇల్లు కల్పించాలని కోరారు. ఈ కాలనీలో నివసిస్తున్న ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. వివిధ సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ. జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, నందవరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరసప్ప,రఫిక్, అజయ్ పాల్గొన్నారు.

# అన్నప్రసాద పథకానికి విరాళం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,000/- లను సుబ్రాహ్మణ్యం, సుమిత్ర, మదనపల్లి వారు అందజేశారు. ఈ మొత్తాన్ని అన్నప్రసాదవితరణ సహాయ కార్యనిర్వహణ అధికారి సతీష్ మల్లిక్, పర్యవేక్షకులు పి.దేవిక కు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు.

# ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు..

## వరంగా మారిన సర్కార్ నిర్ణయం



తెలంగాణ: వృద్ధులకు జెరియాట్రిక్ వార్డులు ఎంతో ఉపయోగపడుతున్నాయి. మేలో ప్రారంభమైన ఈ వార్డుల ద్వారా కేవలం రెండు నెలల్లోనే 2.59 లక్షల మంది ఓపీ సేవలు, 32 వేల మంది ఇన్‌పేషెంట్ సేవలు పొందారు. ఇక్కడ ఉచితంగా లభించే ఫిజియోథెరపీ సేవలు వృద్ధులకు ఆర్థికంగా ఊరటనిస్తున్నాయి. ఈ వార్డులే కాకుండా, ప్రభుత్వం ప్రతి గురువారం ప్రత్యేక క్లినిక్‌లు, ఇంటి వద్దకే వైద్య సేవలు వంటి కార్యక్రమాలు చేపట్టి, వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన జెరియాట్రిక్ వార్డులు గొప్ప వరంగా మారాయి. ఈ ఏడాది మే నెలలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని బోధనాస్పత్రుల్లో ఈ వార్డులను ప్రారంభించారు. పదేసి పడకలతో ప్రారంభమైన ఈ వార్డులు వృద్ధుల నుంచి విశేష స్పందన పొందుతున్నాయి. వైద్యారోగ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. కేవలం రెండు నెలల కాలంలోనే ఈ జెరియాట్రిక్ వార్డుల ద్వారా లక్షలాది మంది వృద్ధులు వైద్య సేవలు పొందారు. 2,59,880 మంది ఓపీ (ఔట్‌పేషెంట్) సేవలు, 32,313 మంది ఇన్‌పేషెంట్ సేవలు, 19,685 మంది ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకున్నారు.

ముఖ్యంగా ఆర్థో, ఈఎన్‌టీ, జనరల్ మెడిసిన్, మానసిక వైద్య సేవలు పొందుతున్న వృద్ధుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. వృద్ధాప్యంలో మోకాళ్లు, ఇతర కీళ్ల నొప్పులు సాధారణ సమస్య. వీటికి ఫిజియోథెరపీ ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఒక్కో సెషన్‌కు రూ.500 నుంచి రూ.1000 వరకు ఖర్చవుతుంది. కానీ జెరియాట్రిక్ వార్డుల్లో ఈ సేవలు పూర్తిగా ఉచితంగా లభిస్తున్నాయి. ఇది వృద్ధులకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనకరంగా మారింది.

జెరియాట్రిక్ వార్డులతో పాటు, వైద్యారోగ్య శాఖ వృద్ధుల కోసం మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది. ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, బస్తీ దవాఖానాల్లో ప్రతి గురువారం వృద్ధుల కోసం ప్రత్యేక క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు. పల్లె, బస్తీ దవాఖానాలకు రాలేని వృద్ధులకు ఇంటివద్దకే వెళ్లి వైద్య సేవలు అందించాలని వైద్యశాఖ ఆదేశించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ, డయాగ్నొస్టిక్ కేంద్రాల వద్ద వృద్ధులకు క్యూలో నిలబడకుండా ప్రత్యేక సేవలు అందించాలని సూచించింది. ఈ వినూత్న కార్యక్రమం తెలంగాణలోని వృద్ధులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తుందని అధికారులు చెబుతున్నారు.

# ఇక సిగ్నల్ ఫ్రీ జర్నీ

హైదరాబాద్: కేబీఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి రూ.1090 కోట్లతో కొత్తగా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించడానికి జీహెచ్‌ఎంసీ సిద్ధమవుతోంది. ఎకో సెన్సిటివ్ జోన్ దెబ్బతినకుండా కొత్త డిజైన్లను రూపొందించారు. ఈ ప్రాజెక్టు కోసం 1,942 చెట్లను తొలగించాల్సి ఉండగా.. వాటిలో సగాన్ని తిరిగి నాటుతారు. మరోవైపు.. ఏఓసీ రోడ్ల సమస్యకు పరిష్కారంగా 6 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌కు టెండర్లు పిలిచారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నగరంలో ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి.

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ప్రధాన సమస్యగా మారింది. కొన్ని ప్రాంతాల్లో అయితే కి.మీ మేర సిగ్నళ్ల వద్ద బారులు తీరాల్సిన పరిస్థితి. పెరుగుతన్న నగర జనాభా, వాహనాల వినియోగం పెరగటంతో ట్రాఫిక్ సమస్యలు పెరిగాయి. దీంతో నగరంలో కొత్తగా ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, రహదారుల నిర్మాణానికి తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో ఇవి అందుబాటులోకి రావటమే కాకుండా ట్రాఫిక్ కష్టాలను దాదాపుగా తీరుస్తున్నాయి. తాజాగా.. హైదరాబాద్ నడిబొడ్డున కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు అందుబాటులోకి రానున్నాయి.

కాసు బ్రహ్మానంద రెడ్డి (కేబీఆర్) పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు కీలక ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. సుమారు రూ.1090 కోట్లతో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ పనులను చేపట్టేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిద్ధమవుతోంది. గతంలో ఈ ప్రాజెక్టుపై దాఖలైన న్యాయస్థాన కేసులన్నీ కొలిక్కి రావడంతో, కొత్త డిజైన్లతో ఈ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో కింద రూపొందించిన డిజైన్ల ప్రకారం పనులు చేపడితే, పార్కు చుట్టూ ఉన్న ఎకో సెన్సిటివ్ జోన్ దెబ్బతింటుందని, పెద్ద సంఖ్యలో చెట్లను తొలగించాల్సి వస్తుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై అనేక కేసులు కూడా నమోదయ్యాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత ప్రభుత్వం పాత డిజైన్లను మార్చి కొత్త ప్రణాళికలను రూపొందించింది.

కొత్త డిజైన్ల ప్రకారం.. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు సెన్సిటివ్ జోన్‌కు దూరంగా ప్రస్తుతం ఉన్న రోడ్డుపైనే నిర్మిస్తారు. ఈ మార్పుల వల్ల పర్యావరణానికి జరిగే నష్టం తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే ఈ కొత్త డిజైన్ల అమలు కోసం మొత్తం 1,942 చెట్లను తొలగించాల్సి ఉంటుందని జీహెచ్‌ఎంసీ ముఖ్య ఇంజినీరు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఇందులో సగం చెట్లను వేర్వేరు ప్రాంతాల్లో తిరిగి నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించడం ఒక పెద్ద సవాలుగా మారింది. పార్కు చుట్టూ ఉన్న ఆరు కూడళ్ల వద్ద దాదాపు 307 ఆస్తులను సేకరించాల్సి ఉందని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తయితే పనులు వెంటనే ప్రారంభమవుతాయి.

# ఇక 7 సంవత్సరాల పాటు..



హైదరాబాద్: వీధిలైట్ల నిర్వహణకు జీహెచ్‌ఎంసీ రూ.900 కోట్లతో కొత్త ప్రాజెక్టును ప్రారంభించనుంది. ఏడేళ్లపాటు నగరంలో నిరంతర వెలు గులు అందించేందుకు టెండర్ల ప్రక్రియ మొదలైంది. నాణ్యత, జవాబు దారీతనంతో పాటు ప్రతి స్తంభానికి ఎర్తింగ్ ఏర్పాటు చేయనున్నారు. కొత్త నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే జరిమానాలు విధిస్తారు. ఈ ప్రాజెక్టుతో నగరంలో రాత్రిపూట ప్రయాణాలు సురక్షి తంగా సాగుతాయని అధికారులు తెలిపారు.

హైదరాబాద్ నగరాన్ని ఏడేళ్లపాటు చీకట్లు లేకుండా.. నిరంతరం వెలుగులతో నింపడానికి జీహెచ్‌ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) సిద్ధమవుతోంది. ఇందుకోసం రూ. 900 కోట్లతో భారీ వీధిలైట్ల నిర్వహణ ప్రాజెక్టుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. పురపాలక శాఖ కార్యదర్శి ఇలంబర్తి పచ్చజెండా ఊపడంతో.. కమిషనర్ కర్ణన్ ఆధ్వర్యంలో టెండర్ల ప్రక్రియ మొదలైంది. ఈ ప్రాజెక్టు రెండు నెలల్లో కార్యరూపం దాల్చనుంది. గతంలో కాంట్రాక్టు నిబంధనలు సరిగా లేక, లైట్లు వెలగకపోయినా కఠిన చర్యలు తీసుకోలేకపో యామని.. అందుకే ఇప్పుడు కొత్త నిబంధనలతో బలోపేతమైన వ్యవస్థను తీసుకొస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఈ కొత్త ప్రాజెక్టులో నాణ్యత, జవాబుదారీ తనం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. గతంలో వీధిలైట్లు ఆరిపోవడం లేదా 48 గంటలకు మించి వెలగకపోవడం లాంటివి జరిగితే సదరు కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవడం కష్టమయ్యేది. కానీ ఇప్పుడు కొత్త విధానంలో.. 48 గంటలు దాటితే జరిమానా విధించడం వంటి కఠిన నిబంధనలను పొందుపరిచారు.

### ప్రతి స్తంభానికి ఎర్తింగ్..

వర్షాలు, గాలి దుమారం వంటి సమయాల్లో వీధిలైటు స్తంభాలను ముట్టుకోవాలంటే కరెంటు షాక్ భయంతో ప్రజలు వణుకుతుంటారు. చాలా చోట్ల ఎర్తింగ్ లేకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రాణాపాయాన్ని నివారించడానికి, నగరంలోని ప్రతి వీధిలైటు స్తంభానికి తప్పనిసరిగా ఎర్తింగ్ చేయాలనే నిబంధనను జీహెచ్‌ఎంసీ పక్కాగా సిద్ధం చేసింది. ఇది ప్రజల భద్రతకు ఎంతో అవసరం.

### ఆర్థిక ప్రయోజనాలు, మెరుగైన సేవలు..

కొత్త టెండరు నిబంధనల ప్రకారం.. కొత్తగా ఏర్పాటు చేసే ఒక్కో వీధిలైటుకు జీహెచ్‌ఎంసీ ప్రతి నెలా రూ. 168 చెల్లించనుంది. ఈ ధరలో లైట్లతో పాటు, విద్యుత్తు స్తంభం, తీగలు, ఇతర నిర్వహణ ఖర్చులన్నీ సదరు కాంట్రాక్ట్ సంస్థవే అని నిబంధన పెట్టారు. గతంలో జీహెచ్‌ఎంసీ ఈ అన్నింటికీ వేర్వేరుగా బిల్లులు చెల్లించేది. ఈ కొత్త విధానంతో జీహెచ్‌ఎంసీకి ఆర్థికంగా ఖర్చులు తగ్గుతాయని, అదే సమయంలో వీధిలైట్లు నిరంతరాయంగా వెలుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ప్రాజెక్టు ప్రజలకు మెరుగైన రాత్రిపూట ప్రయాణ సౌకర్యాన్ని, భద్రతను అందిస్తుంది. చీకటి ప్రదేశాల్లో నేరాలు తగ్గుతాయి. నగరంలో రాత్రిపూట కార్యకలాపాలు పెరిగి, ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు చేకూరుతుంది. మొత్తంగా.. ఈ కొత్త వీధిలైట్ల ప్రాజెక్టు హైదరాబాద్‌ను మరింత సురక్షితమైన, ప్రకాశవంతమైన నగరంగా మార్చనుంది.

# వర్షాలపై వాతావరణశాఖ కీలక ప్రకటన

తెలంగాణ: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో నేడు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఆగస్టు 5 తర్వాత భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఈ ఏడాది వర్షాకాలంలో వర్షాలు సరిగా కురవకపోటవంతో 4 శాతం లోటు వర్షపాతం నమోదైందని అధికారులు తెలి పారు. ఈ రానున్న వర్షాలు ఆ లోటును భర్తీ చేయవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీ డనం కారణంగా తెలంగాణలో రానున్న రోజు ల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించి ంది. అండమాన్ సమీపంలో ఏర్పడిన ఈ అల్పపీడనం క్రమంగా బలపడి, తూర్పు, మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మార నుందని అధికారులు తెలిపారు. దీని ప్రభా వంతో రాష్ట్రంలో నేటి నుంచి వాతావరణం మారనుందని పేర్కొన్నారు. నేడు తెలంగాణ లోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ వర్షాలు ఉరుములు, మెరుపులతో కూడి ఉంటా యని, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నేడు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలపై ఈ వాయుగుండం ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు వివరించారు. ఆగస్టు 5 తర్వాత రాష్ట్రవ్యాప్తం గా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. గత 24 గంటల్లో నారాయణపేట జిల్లాలోని మాగనూరులో అత్యధికంగా 3.13 సెం.మీ. వర్షపాతం నమోదు కాగా, కామారెడ్డి జిల్లాలోని జుక్కల్‌లో 2.74 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఇక ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ రాష్ట్రంలో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవలేదు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఉత్తర భారతదేశం వైపు ఎక్కువగా కేంద్రీకృతం కావడంతో ఆ ప్రాంతంలో భారీ వర్షాలు కురిశాయి. నైరుతి గాలులు పొడిబారిపోవడం కూడా వర్షాలు తగ్గడానికి ఒక ముఖ్య కారణంగా నిపుణులు పేర్కొన్నారు.

# కన్నీళ్లు తెప్పిస్తున్న ఇంటర్ విద్యార్థిని లేఖ..

## ప్రతీ అక్షరం ఆలోచింపజేసే విధంగా..

హన్మకొండ: ఏ విద్యార్థికి అయినా పదో తరగతి వరకు ఇంటి దగ్గర స్కూళ్లో చదువుతారు కాబట్టి.. అంత పెద్దగా కష్టం అనిపించదు. ఇంటర్మీడియట్ నుంచి దాదాపు సిటీల్లో చదవాల్సిన పరిస్థితి ఉంటుంది. అలాంటి సందర్భంలో కొందరు విద్యార్థులు ఇంటి నుంచి వెళ్లేందుకు ఇష్టపడరు. ఒకవేళ వెళ్లినా అక్కడ పరిస్థితులు నచ్చకపోవడం.. తీసుకున్న కోర్సు కూడా వాళ్లకు ఇష్టం లేకపోవడం వంటివి జరుగుతాయి. ఆ విషయాలను తల్లిదం డ్రులతో చెప్పలేకపోయేవారు కొంతమంది ఉంటే.. మరికొంత మంది చెప్పినా వాళ్లు వినకపోవడం జరుగుతుంది. ఇలాంటి తరుణంలో ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోతు న్నారు. ఇటువంటి ఘటనే ఒకటి హన్మకొండ జిల్లా పరిధిలో చోటు చేసుకుంది.

సాధారణంగా పదో తరగతి వరకు పిల్లలు ఇంటి దగ్గర.. తెలిసిన వాతావరణంలో చదువుతారు కాబట్టి పెద్దగా కష్టం అనిపించదు. కానీ ఇంటర్మీడి యట్ నుంచే అసలు పరీక్ష మొదలవుతుంది. దాదాపుగా చాలామంది విద్యార్థులు నగరాలకు వెళ్లి చదవాల్సిన పరిస్థితి. ఈ మారిన వాతావరణం, కొత్త స్నేహితులు, ఇంటికి దూరం కావడం, తీసుకున్న కోర్సు సరిపడకపోవడం వంటి ఎన్నో కారణాలతో కొంతమంది విద్యార్థులు తల్లడిల్లుతారు. తమ బాధను తల్లిదండ్రులకు చెప్పలేక కొందరు, చెప్పినా వారు అర్థం చేసుకోలేక ఇంకొందరు తమలో తామే కుమిలిపోతున్నారు. ఈ మానసిక ఒత్తిడి తీవ్రస్థాయికి చేరి.. చివరికి ప్రాణాలను తీసుకునే దారుణ నిర్ణయాలకు దారితీస్తోంది. ఇలాంటి హృదయ విదారక ఘటనే ఒకటి హన్మకొండ జిల్లా పరిధిలో చోటు చేసుకుంది.

హన్మకొండలోని నయీమ్‌నగర్‌లో ఉన్న ఎస్.ఆర్. జూనియర్ కళాశాలలో చదువుతున్న మిట్టపల్లి శివాని (16) అనే ఎం.పి.సి మొదటి సంవత్సరం విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందింది. మంచిర్యాల జిల్లాకు చెందిన శివాని కళాశాల ప్రాంగణంలోనే కన్నుమూసింది. ఈ విషయంపై కళాశాల యాజమాన్యం వ్యవహరించిన తీరు మరింత ఆగ్రహం తెప్పించింది. శివాని కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా.. మృతదేహాన్ని నేరుగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ చర్యపై శివాని బంధువులతో పాటు ఇతర విద్యార్థులలోనూ తీవ్ర నిరసన వ్యక్తమైంది.

ఘటనా స్థలంలో ఒక సూసైడ్ నోట్ లభించింది. ఆ లేఖలో శివాని తన ఆవేదనను వెళ్లగక్కినట్లు తెలుస్తోంది. 'కళాశాలలో చేర్చే ముందు ఒక్కసారి ఆలోచించాల్సిందిలే' అంటూ ఆమె తన మానసిక సంఘర్షణను వ్యక్తం చేసింది. ఈ లేఖ శివాని తల్లిదండ్రులు, తోబుట్టువుల పట్ల ఉన్న ప్రేమను, అదే సమయంలో తనపై ఉన్న చదువుల భారాన్ని స్పష్టంగా చూపించింది.

'మమ్మీ' అంటూ ఆంగ్లంలో మొదలుపెట్టి రాసిన ప్రతి అక్షరంలోనూ ఆమె మనోవేదన కనిపిస్తోంది. తల్లిదండ్రులు తనను అర్థం చేసుకోలేని తీరును.. దాని వల్ల తాను పడిన గోసను వివరించింది. చదవలేక ఎంతగా నలిగిపోయిందో వెల్లడించింది. చివరికి 'నాకు చావే దిక్కయింది' అంటూ లేఖ ముగించి ఒత్తిడితో తాను పడిన బాధను వివరించింది. తనలాంటి ఒత్తిడి చెల్లి పడకూడదని, ఆమెను బాగా చదివించమని తల్లిదండ్రులను వేడుకుంటూ తన ప్రేమను చాటు కుంది. పసివాడు పుట్టినప్పటి నుంచి తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెంచుకుంటారు. వాడిని పెంచి పెద్ద చేయడంలో తమ సంతోషాన్ని, భవిష్యత్తును చూసుకుంటారు. అలాంటి బిడ్డ అనుకోకుండా అర్ధాంతరంగా తమ జీవితాన్ని ముగించుకుంటే, ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం. చిన్నప్పటి నుంచి కంటికి రెప్పలా కాపాడి, ఎన్నో త్యాగాలు చేసి, రేపటి భవిష్యత్తును కలగన్న తల్లిదండ్రులు, ఇలాంటి ఘటనలతో కుప్పకూలిపోతారు. వారి ఆశలు అడియాశలవుతాయి.

డా. బి. చిన్నకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకియాట్రీ, ఎంజీఎం ఆసుపత్రి వంటి మానసిక ఆరోగ్య నిపుణులు ఇదే విషయంపై స్పష్టతనిస్తున్నారు. చాలామంది తల్లిదండ్రులు తమ బిడ్డలు గొప్పవారు కావాలని కోరుకుంటూ, తమ ఆశలను వారిపై రుద్దుతారు. అయితే.. ఆ పిల్లలు దానికి మానసికంగా, శారీరకంగా సిద్ధంగా ఉన్నారా లేదా అనేది గుర్తించాలి. పిల్లలు ఏ రంగంలో ఆసక్తి చూపుతారో, 10వ తరగతి దశలోనే గుర్తించి.. వారికి తగిన చదువునే ఇంటర్ స్థాయిలో ఎంచుకునేలా ప్రోత్సహించాలి.

### మానసిక స్థితిని గుర్తించడం ఎలా..?

పిల్లలను ఇష్టంలేని చదువులు చదవమని బలవంతం చేస్తే, మొదట్లో ఒప్పుకున్నా, రానురాను ఒత్తిడికి లోనవుతారు. మెరుగైన ఫలితాలు రానప్పుడు, అటు తల్లిదండ్రులకు, ఇటు కళాశాల అధ్యాపకులకు కారణం వివరించలేక మానసికంగా కుంగిపోతారు. ఇదే సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలకు పునాది పడుతుంది. ఆ స్థితిని గుర్తించి, ఓదార్చగలిగితే, ఆలోచనల నుంచి వారిని బయటపడేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. కళాశాల యాజమాన్యాలు కూడా విద్యార్థుల మానసిక ఒత్తిడి నివారణ అంశాలపై ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి బోధించాలి. వెనుకబడిన విద్యార్థులు కుంగిపోకుండా, వారి ఇష్టాలను గుర్తించేలా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలి. ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు సీరియస్‌గా స్పందిస్తూ, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. కళాశాల ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. పోలీసులు పూర్తి విషయాలను వెలికితీసేందుకు విచారణ ప్రారంభించారు.



# 2.5 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు..

తెలంగాణ: డిజిటల్ హెల్త్ కార్డుల జారీ వేగవంతమైంది. ఇప్పటికే 2.50 కోట్ల మంది అభా కార్డులు పొందగా.. 68 లక్షల మంది తమ ఆరోగ్య రికార్డులను లింక్ చేసుకున్నారు. 14 అంకెల ప్రత్యేక ఐడీ ద్వారా రోగుల హెల్త్ హిస్టరీ మొత్తం ఒకేచోట నిక్షిప్తమవుతుంది. దీనివల్ల డాక్టర్లు చికిత్స సులభంగా అందించవచ్చు. ఆసుపత్రుల్లో ఓపీ రిజిస్ట్రేషన్ కోసం క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారా టోకెన్ పొందే వెసులుబాటు కూడా ఈ కార్డుతో లభిస్తుంది.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద డిజిటల్ హెల్త్ కార్డుల జారీలో తెలంగాణ రాష్ట్రం వేగంగా దూసుకుపోతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 2.50 కోట్ల మంది ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్(అభా) పొందారు. వీరిలో 68 లక్షల మంది తమ హెల్త్ రిపోర్టులను అభాతో అనుసంధానం చేసుకున్నారు. ఒక్క జులై నెలలోనే 2.36 లక్షల మంది తమ రికార్డులను డిజిటల్‌గా లింక్ చేసుకున్నారు.

హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. ప్రతి అభా కార్డుకు 14 అంకెల యూనిక్ ఐడీ కేటాయించబడుతుంది. ఈ ఐడీ సహాయంతో ఆరోగ్య సమస్యలు, ల్యాబ్ రిపోర్టులు, మందుల వివరాలు, గతంలో తీసుకున్న చికిత్సలు వంటి అన్ని మెడికల్ రికార్డులను ఒకే చోట నిక్షిప్తం చేయవచ్చు. రోగి ఏ ఆసుపత్రికి వెళ్లినా, డాక్టర్లు ఈ అకౌంట్ ద్వారా వారి హెల్త్ హిస్టరీని త్వరగా తెలుసుకొని సరైన చికిత్స అందించడం సులభమవుతుంది.

### అభా అకౌంట్ ఎలా పొందాలి?

అభా అకౌంట్ పొందడం చాలా సులభం. రెండు మార్గాల ద్వారా దీన్ని పొందవచ్చు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోని సిబ్బంది అభా ఐడీని జనరేట్ చేసి ఇస్తారు. దీనికోసం ఆధార్ నంబర్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ వంటి గుర్తింపు కార్డు అవసరం. రోగులు స్వయంగా కూడా ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అధికారిక వెబ్‌సైట్ abdm.gov.in లోకి వెళ్లి కార్డు పొందవచ్చు. ఈ వెబ్‌సైట్‌లో ఆధార్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను నమోదు చేసి, సులభంగా అభా అకౌంట్ క్రియేట్ చేసుకోవచ్చు.

### అభా కార్డుతో లాభాలు

అభా కార్డు ఉన్న రోగులకు ఓపీ రిజిస్ట్రేషన్ కోసం క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు.

అభా యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకొని, ఆసుపత్రిలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా టోకెన్ పొందవచ్చు. ఇంటి నుంచే టోకెన్ జనరేట్ చేసుకునే సౌలభ్యం కూడా ఉంది. పేషెంట్ హెల్త్ హిస్టరీ మొత్తం అకౌంట్‌లో నిక్షిప్తమై ఉండటం వల్ల డాక్టర్లు సమస్యను త్వరగా అర్థం చేసుకొని చికిత్స అందించడం సులభమవుతుంది. ఈ డిజిటల్ హెల్త్ మిషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఆరోగ్య రికార్డులను ఏకీకృతం చేసి, భవిష్యత్తులో ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్డుల జారీని తప్పనిసరి చేయాలని నేషనల్ మెడికల్ కమిషన్ కూడా మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేసింది.

# ఫోన్ నుంచే బర్త్, డెత్ సర్టిఫికెట్లు..

## ఈజీగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు...


హైదరాబాద్: జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో పారదర్శకత కోసం జీహెచ్‌ఎంసీ కొత్త విధానాన్ని ప్రవేశపెడుతోంది. నకిలీ సర్టిఫికెట్ల జారీని అరికట్టేందుకు, మొబైల్, వెబ్ ఆధారిత సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్‌ను అమలు చేయనుంది. ఈ ప్రాజెక్టుకు పురపాలక శాఖ ఆమోదం తెలిపింది. ఈ విధానం వల్ల మీ సేవా కేంద్రాలపై ఆధారపడకుండా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. అంతేకాకుండా, సీఆర్ఎస్ సేవలు ఉచితం కావడంతో జీహెచ్‌ఎంసీకి ఏటా రూ.5 కోట్ల వరకు ఆదా అవుతుంది. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో అక్రమాలను అరికట్టేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన, పారదర్శక విధానం అమలుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఉన్న మీ సేవా కేంద్రాలపై ఆధారపడకుండా, పౌరులు నేరుగా తమ మొబైల్ లేదా వెబ్ ద్వారా దరఖాస్తు చేసుకుని, సర్టిఫికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేలా అత్యాధునిక సాంకేతికతను తీసుకురావాలని భావిస్తోంది. గతంలో మెరుగైన పౌరసేవల పేరుతో తక్షణ ఆమోదం విధానాన్ని ప్రవేశపెట్టారు. అయితే, కొన్ని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు దీన్ని దుర్వినియోగం చేసి దాదాపు 26 వేల నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారు. ఈ తరహా అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఈ కొత్త విధానం ఉపయోగపడుతుంది.

కొత్త విధానంలో, సంబంధిత అధికారి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తారు. దీనివల్ల అవకతవకలకు ఆస్కారం ఉండదు. జీహెచ్‌ఎంసీ ఇప్పుడు భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం పరిధిలోని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్‌ను ఉపయోగించాలని నిర్ణయించింది. ఈ వ్యవస్థ ద్వారా మొబైల్ లేదా వెబ్ ఉపయోగించి నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తుల స్టేటస్ ట్రాక్ చేయవచ్చు. ఈ కొత్త ప్రతిపాదనకు పురపాలక శాఖ ఇప్పటికే ఆమోదం తెలిపింది.

ప్రస్తుతం ఈ ఫైలు ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పరిశీలనలో ఉంది. ప్రస్తుతం, జీహెచ్‌ఎంసీ పరిధిలో ఏటా సుమారు 2 లక్షల వరకు జననా లు, 60 వేల నుంచి 70 వేల వరకు మరణాలు నమోదవుతు న్నాయి. భారీ సంఖ్యలో పత్రాలు జారీ చేయాల్సి ఉన్నందున, మరింత సమర్థవంతమైన వ్యవస్థ అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ కోసం జీహెచ్‌ఎంసీ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అనే సంస్థ సాంకేతిక సేవలను ఉపయోగించుకుం టోంది. దీనికోసం జీహెచ్‌ఎంసీ ఏటా రూ.5 కోట్ల వరకు చెల్లిస్తోంది. అయితే, సాంకేతిక సేవలు ఉచితం. దీనివల్ల జీహెచ్‌ఎంసీకి ఏటా రూ.5 కోట్ల వరకు ఆదా అవుతుంది.

# రజనీకాంత్ కాళ్లు మొక్కిన ఆమిర్‌ఖాన్..






సూపర్‌స్టార్ రజనీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న 'కూలీ' చిత్రం ట్రైలర్ లాంచ్ చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఆమిర్ ఖాన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రజనీకాంత్‌ను ఆమిర్ ఖాన్ పాదాభివందనం చేయగా, రజనీకాంత్ ఆయన్ని ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. ఈ చిత్రంలో నాగార్జున, ఉపేంద్ర, శ్రుతి హాసన్ వంటి భారీ తారాగణం ఉండటం విశేషం.

సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'కూలీ'. ఇందులో కింగ్ అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శ్రుతి హాసన్, సౌబిన్ షాహిర్, సత్యరాజ్ వంటి స్టార్ క్యాస్టింగ్ నటించిన ఈ పాన్ ఇండియా సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ కూడా ఓ స్పెషల్ క్యామియో రోల్ ప్లే చేసిన సంగతి తెలిసిందే. పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. శనివారం చెన్నైలో గ్రాండ్ గా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది.

'కూలీ' ఈవెంట్ కి రజనీకాంత్, నాగార్జునతో పాటుగా ఇతర ప్రధాన నటీనటులు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. ముంబై నుంచి ఆమిర్ ఖాన్ కూడా ఈ కార్యక్రమానికి వచ్చారు. ఈ సందర్భంగా రజనీ పాదాలకు ఆమిర్ నమస్కరించారు. వెంటనే రజనీ ఆయన్ని పైకి తీసుకొని ఆప్యాయంగా గట్టిగా కౌగిలించుకున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమిర్ పెద్ద హీరో అయ్యుండి తన సహ నటుడికి గౌరవంగా పాదాభివందనం చేయడం ఎంతో గొప్ప విషయమని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. లోకేష్ కనగరాజ్, అనిరుధ్ కూడా రజనీ కాళ్లు మొక్కి బ్లెస్సింగ్స్ తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ.. "లోకేష్ నన్ను కలిసినప్పుడు ఈ స్టోరీ, రిలీజ్ డేట్ గురించి నేను ఆయన్ను అడగలేదు. ఎందుకంటే ఇది రజనీ సర్ ఫిల్మ్. అంతకుమించిన విశేషం ఇంకేముంటుంది. షూటింగ్ ఎప్పుడు మొదలు పెడుతున్నాం అని మాత్రమే నేను లోకేష్ ను అడిగాను" అని చెప్పారు.

# నా జీవితానికి అది చాలు



'కింగ్డమ్' విజయంతో విజయ్ దేవరకొండ చాలా ఆనందంగా ఉన్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకి అన్ని ప్రాంతాల్లో మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా చూసి సుకుమార్ ఫోన్ చేసి అభినందించారని విజయ్ తెలిపారు. రెండు భాగాల కథగా మొదటే ప్లాన్ చేశామని, రెండో భాగం మరింత అద్భుతంగా ఉంటుందని అన్నారు. 'కింగ్డమ్ 2'లో ఓ పెద్ద స్టార్ హీరో కనిపిస్తాడని హింట్ ఇచ్చారు. సుకుమార్‌తో సినిమా చేసే కోరిక ఎప్పటి నుంచో ఉందని, త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నట్టు చెప్పారు నేను ఏం చేసినా ప్రేక్షకులకి మంచి సినిమా ఇవ్వాలన్న కసితోనే చేస్తాను అంటున్నారు రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ . తాజాగా 'కింగ్‌డమ్'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఆయన ఆ చిత్రం సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తున్నారు. తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.39 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం మూడు రోజులకి కలిపి ఇండియాలో రూ.33 కోట్ల నెట్ కలెక్షన్లు రాబట్టింది. ఆదివారం అడ్వాన్స్ బుకింగ్స్ బాగానే ఉండటంతో మంచి కలెక్షన్లే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రం విజయంపై తాజాగా మీడియాతో మాట్లాడిన విజయ్ దేవరకొండ ఎన్నో విశేషాలు పంచుకున్నారు.

'సినిమా విడుదలకు ముందుకు అందరిలాగే నాకూ ఒత్తిడి ఉంటుంది. ' కింగ్‌డమ్ ' హిట్‌తో చాలారోజుల తర్వాత నా అభిమానుల కళ్లలో ఆనందం చూశాను. మొదటి షో చూడగానే 'మనం హిట్ కొట్టినం' అంటూ చాలామంది పోస్టులు పెట్టడం సంతోషంగా అనిపించింది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఓవర్సీర్ నుంచి కూడా చాలామంది ఫోన్లు చేసి విషెస్ చెప్పారు. డైరెక్టర్ సుకుమార్ కూడా ఫోన్ చేసి... సినిమా తనకు ఎంతగానో నచ్చిందని చెప్పారు. ఆయన ప్రశంస నాకు రెట్టింపు సంతోషాన్నిచ్చింది. ఈ స్టోరీని గౌతమ్ చెప్పినప్పుడు ఆసక్తికరంగా అనిపించింది. కుటుంబ అనుబంధాలని, ఎమోషన్స్‌ని ఆయన డీల్ చేసిన తీరు నాకు చాలా ఇష్టం. ఈ మూవీలో ఏ ఒక్క యాక్షన్ సీక్వెన్స్ కూడా బలవంతంగా ఇరికించినట్లుగా ఉండదు. ప్రతి పోరాటం చుట్టూ బలమైన భావోద్వేగాలు పండేలా చేస్తూనే హీరో పాత్రను కొత్తగా, ఆసక్తికరంగా తీర్చిదిద్దాడు'

'కింగ్‌డమ్' కథ మొత్తం విన్నాక దీన్ని 3 గంటల్లో ప్రేక్షకులకి చెప్పడం కష్టమనిపించింది. అందుకే తొలి పార్ట్‌లో సూరి జర్నీని చూపిస్తూ.. అన్నని వెతుక్కుంటూ వెళ్లడం వరకే చూపించాం. కానిస్టేబుల్‌గా మొదలుపెట్టి ఓ తెగకు రాజుగా మారడం వరకే తొలి భాగంలో చూపించాం. రెండో భాగం దేశభక్తి నేపథ్యంలో ఉంటుంది. ఫస్ట్ పార్ట్‌తో పోలిస్తే సెకండ్ పార్ట్ మరింత అద్భుతంగా ఉంటుంది. 'కింగ్‌డమ్ 2'లో ఓ పెద్ద స్టార్ కచ్చితంగా కనిపిస్తారు. ఆయన ఎవరు అన్నది అప్పటివరకు సస్పెన్స్‌గా ఉంచుతాం. ఈ సినిమాకి ముందుగా 'దేవర నాయక' అనే టైటిల్ అనుకున్నాం. కానీ ఎన్టీఆర్ 'దేవర' కోసం మా టైటిల్‌ను వదులుకోవాల్సి వచ్చింది' అని చెప్పుకొచ్చారు విజయ్ దేవరకొండ.

'నా కెరీర్‌లో 'అర్జున్ రెడ్డి' మరిచిపోలేని చిత్రం. దానికి బెస్ట్ యాక్టర్ అవార్డు తీసుకున్నప్పుడు గర్వంగా అనిపించింది. ఆ సినిమాకి నేను తీసుకున్న రెమ్యునరేషన్ రూ.5లక్షలు మాత్రమే. ఆ సినిమాకి సంబంధించి నాకొచ్చిన అవార్డును వేలం వేస్తే రూ.25 లక్షలు వచ్చాయి. అంత డబ్బు జీవితంలో ఎప్పుడూ చూడలేదు. దాన్ని కొన్ని మంచి పనులకు వినియోగించాను. పదేళ్ల క్రితం నేను ఎవరికీ తెలియదు. కానీ ఇప్పుడు నా సినిమాలు చూడటానికి లక్షలాది మంది ప్రేక్షకులు థియేటర్లకి వస్తున్నారు. ఈ జీవితానికి అది చాలు. 'అర్జున్ రెడ్డి' టైమ్ నుంచి సుకుమార్‌తో సినిమా చేయాలని అనుకుంటున్నారు. భవిష్యత్తులో చేసే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రాహుల్ సంకృత్యాన్ డైరెక్షన్లో ఓ సినిమా చేస్తున్నాను. ఇది రాయలసీమ నేపథ్యలో ఉంటుంది. దాంతో పాటు కోలా రవికిరణ్‌తో మరో సినిమా చేస్తున్నా' అని తన కెరీర్ గురించి వివరించాడు విజయ్ దేవరకొండ.



# చిరిగిన ప్యాంట్ వేసుకున్న జూనియర్ సమంత..



బిగ్ బాస్ సీజన్ 3 ఫేమ్ అషు రెడ్డి తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్టుతో మళ్లీ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బ్లాక్ టీషర్ట్, టోర్న్ జీన్స్‌లో స్టైలిష్‌గా మెరిసిన అషు, "నేను డ్రైవ్ చేస్తాను, నన్ను ముందు సీటులో కూర్చోనిస్తావా?" అనే క్యాప్షన్ జోడించింది. అయితే ఈ గ్లామర్ షోపై నెటిజన్లు స్పందించారు. స్టైలిష్‌గా ఉన్నావని కొందరు, ఇదేం ఫ్యాషన్ అని మరికొందరు ఆమెను తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. తరచూ ఇలాంటి పోస్టులతో అషు విమర్శల పాలు అవుతుండగా, మరికొందరు మాత్రం ఆమె స్టైల్‌కు మద్దతు పలుకుతున్నారు.అషు రెడ్డి ... బుల్లితెర ప్రేక్షకులకి పరిచయం అక్కర్లేని పేరు. చూడటానికి హీరోయిన్ సమంతలా ఉండటంతో అందరూ ఆమెను జూనియర్ సమంత అని పిలుస్తుంటారు. సోషల్‌మీడియా ద్వారా ఫేమస్ అయిన అషు రెడ్డి బిగ్‌బాస్ ద్వారా మరింత క్రేజ్ తెచ్చుకుంది. తన అందచందాలను అస్సలు దాచుకోకుండా సోషల్‌మీడియా ద్వారా నెటిజన్లను అలరిస్తూ ఉంటుంది. అందం ఉన్నా అదృష్టం కలిసిరాకపోవడంతో సినీ ఇండస్ట్రీలో రాణించలేకపోతోంది. కొన్ని సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో నటించినా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో బుల్లితెరపై టీవీ షోలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తోంది. సోషల్‌మీడియాలో అషు రెడ్డి వదిలే పోస్టులు తెగ వైరల్ అవుతుంటాయి. ఆమె వదిలే గ్లామర్ ట్రీట్‌కు నెటిజన్లు కొంటె కామెంట్లతో రిప్లయ్ ఇస్తుంటారు.

తాజాగా అషు రెడ్డి తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో కొన్ని ఫోటోలు షేర్ చేసింది. అందులో పైన బ్లాక్ టీషర్ట్, కింద టోన్ జీన్స్ వేసుకుని గాగుల్స్ పెట్టుకుని కేటీఎం స్పోర్ట్స్ బైక్ వద్ద ఫోటోలు దిగింది. వాటిని ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ 'నేను డ్రైవ్ చేస్తాను... నన్ను ముందు సీటులో కూర్చోనిస్తావా' అంటూ క్యాప్షన్ జోడించింది. అయితే టోన్ జీన్స్ మరీ చిరిగిపోయి ఆమె తొడలు కనిపిస్తున్నాయి. దీంతో నెటిజన్లు కొంటె కామెంట్లతో ఆమెను ఆటపట్టిస్తున్నారు. నీ డ్రెస్ అదిరింది.. పాపం మంచి ప్యాంట్ కొనుక్కోవడానికి డబ్బుల్లేక చిరిగిన ప్యాంట్ వేసుకుంటున్నావా.. పాపం పేద అమ్మాయి, ఎక్కడ చించాలో అక్కడే చించావ్.. అంటూ వరుస కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. బిగ్‌బాస్ సీజన్ 3, బిగ్‌బాస్ నాన్‌స్టాప్ షోల ద్వారా తెలుగు ప్రేక్షకులకు చేరువైన అషు రెడ్డి ప్రస్తుతం పలు టీవీ కార్యక్రమాలు, సినిమాలు, వెబ్ సిరీస్‌లతో తీరిక లేకుండా ఉన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ.. తన వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలను అభిమానులతో పంచుకుంటూ ఉంది. గతంలో రామ్ గోపాల్ వర్మతో ఆమె చేసిన ఒక బోల్డ్ ఇంటర్వ్యూ సంచలనం సృష్టించింది. ఇటీవల అషుకి బ్రెయిన్ సర్జరీ జరిగింది. సర్జరీకి ముందు, తర్వాత తాను ఎదుర్కొన్న పరిస్థితుల్ని ఆమె సోషల్‌మీడియాలో షేర్ చేసుకుంది. జూన్ నెలలో అస్సాంలోని ప్రసిద్ధ కామాఖ్య దేవి ఆలయాన్ని సందర్శించిన ఆమె ప్రముఖ జ్యోతిష్యుడు వేణు స్వామితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలకు సంబంధించి ఫోటోలు, వీడియోలను అషురెడ్డి తన ఇన్ స్టాగ్రామ్ ఖాతాల్లో పోస్ట్ చేశారు.

# మళ్లీ దొరికేసిన తమన్..

పవన్ కల్యాణ్ నటిస్తున్న 'ఓజీ' సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ సింగిల్‌పై ప్రశంసలే వచ్చాయి. థమన్ అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్‌కి గూస్ బంప్స్ వచ్చాయని అభిమానులు స్పందించారు. అయితే బాలీవుడ్ మూవీ 'బేబీ జాన్'లోని ఓ మ్యూజిక్ వీడియోని పోలి ఉండటంతో కాపీ ట్యూన్ అంటూ ట్రోల్స్ మొదలయ్యాయి. దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వ్యంగ్యాలు, మిమ్స్ వస్తున్నాయి. ప్రభాస్ నటిస్తున్న 'ది రాజాసాబ్' చిత్రం నుంచి కూడా థమన్‌ని తప్పించాలంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

'జులాయి'లో ఓ డైలాగ్ ఉంటుంది. 'ఎక్కడ దొంగతనం చేసినా నిమిషాల్లో దొరికిపోవడం వాడి స్పెషాలిటీ' అని బ్రహ్మానందం గురించి రాజేంద్రప్రసాద్ చెబుతాడు. సరిగ్గా ఇప్పుడు ఇదే డైలాగ్ పట్టుకుని తమన్ ని ఆడేసుకుంటున్నారు ప్రభాస్ ఫ్యాన్స్. ప్రస్తుతం తెలుగులో టాప్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకడిగా కొనసాగుతోన్న తమన్‌పై కాపీ మాస్టర్ అన్న అపవాదు ఎప్పటి నుంచో ఉంది.



ఇంగ్లీష్, హిందీ సినిమాల్లోని ట్యూన్లు కాపీ కొట్టేసి తెలుగులో సాంగ్స్ కంపోజ్ చేస్తుంటాడని తనపై ఆరోపణ. దీనిపై చాలామంది హీరోల ఫ్యాన్స్ గతంలో సాక్ష్యాలు కూడా బయటపెట్టి తమన్‌ని ఇరకాటంలోకి నెట్టారు. అయితే తనపై ఎంత ట్రోలింగ్ జరుగుతున్నా తాను మాత్రం కాపీలు కొట్టడం మానను అన్నట్లుగా తయారైంది తమన్ పరిస్థితి.

పవన్ కళ్యాణ్, సుజీత్ కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'ఓజీ' చిత్రంపై భారీ అంచనాలున్న సంగతి తెలిసిందే. దసరా సందర్భంగా సెప్టెంబర్ 25న ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శనివారం ఈ మూవీకి సంబంధించి ఫస్ట్ సింగిల్‌ని రిలీజ్ చేశారు. హీరో పాత్రని ఎలివేట్ చేస్తూ సాగిన ఈ పాటకి తమన్ అందించిన మ్యూజిక్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఆ పాట వింటుంటే గూస్ బంప్స్ వస్తున్నాయని, తమన్ అదరగొట్టేశాడని పవన్ ఫ్యాన్స్ కామెంట్లు చేశారు. అయితే సాంగ్ అలా రిలీజ్ అయ్యిందో లేదో తమన్ బాగోతాన్ని కొందరు బయటపెట్టేశారు. 'ఓజీ' ఫస్ట్ సింగిల్.. బాలీవుడ్ చిత్రం 'బేబీ జాన్'లోని ఓ మ్యూజిక్ వీడియోను పోలి ఉందని, తమన్ అక్కడి నుంచి కాపీ కొట్టేశాడని నెటిజన్లు ట్రోలింగ్ మొదలుపెట్టేశారు. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాకి కూడా ఇలా కాపీ కొట్టేస్తే ఎలా బాసూ అంటూ కామెంట్లు వర్షం కురిపిస్తున్నారు.

ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్లుగా 'ఓజీ' కాపీ రైట్ ఇష్యూ ' ది రాజా సాబ్ 'పై పడింది. ఈ చిత్రానికి కూడా తమనే మ్యూజిక్ అందిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఇప్పుడు ప్రభాస్ ఫ్యాన్స్ అతడిని దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ప్లీజ్ దయచేసి రాజా సాబ్ మూవీ నుంచి తమన్‌ని తీసేయాలని డిమాండ్ చేస్తూ.. హ్యాష్‌ట్యాగ్‌ని వైరల్ చేస్తున్నారు. చిన్న హీరోల సినిమాలకు ఏదో బీజీలో కాపీ ట్యూన్లు ఇచ్చాడంటే అర్థముంటుంది గానీ.. వందల కోట్ల బడ్జెట్‌తో పెద్ద హీరోలతో తీసే సినిమాలకి కూడా ఇలా కాపీ ట్యూన్లు కొట్టడం ఏంటని నిలదీస్తున్నారు. 'థమన్ ఇప్పటివరకు ఏ హారర్ మూవీస్‌కి మ్యూజిక్ ఇచ్చాడో చెప్పండ్రా.. అందులోంచి ఏదొకటి కాపీ చేసి 'ది రాజా సాబ్'కి కొట్టేస్తాడు' అంటూ ట్రోల్ చేస్తున్నారు.

# విశాల్ ఇంట్లో పెళ్లి సందడి..



సంప్రదాయ పట్టు పంచెలో విశాల్ ఎనర్జిటిక్‌గా కనిపించ గా, అభిమానులు కూడా శుభాకాంక్షలు చెబుతున్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడిన విశాల్ ఇప్పుడు పూర్తిగా కోలుకున్నారు. ఆయన లుక్ చేసిన నెటిజన్లు విశాల్‌లో పెళ్లి కళ కనిపిస్తోందని కామెంట్లు చేస్తున్నారు.

ఎన్నో చిత్రాల్లో నటించి తమిళ, తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన హీరో విశాల్ ఈ ఏడాది వివాహం బంధంలోకి అడుగుపెట్ట బోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. హీరోయిన్ సాయిధన్సికని తాను పెళ్లాడబోతున్నట్లు కొద్దిరోజుల క్రితమే ఆయన బహిరంగంగా ప్రకటించారు. నడిగర్ సంఘ భవన నిర్మాణం పూర్తయ్యేవరకు పెళ్లి చేసుకోనని శపథం చేసిన విశాల్ దానికి కట్టుబడే ఇన్నాళ్లూ పెళ్లి జోలికి పోలేదు. ఈ మధ్యలో ఆయనతో చాలామంది హీరోయిన్లతో డేటింగ్‌లో ఉన్నారంటూ వార్తలు హల్‌చల్ చేశాయి. తాను మాట ఇచ్చిన ప్రకారం ఆ భవన నిర్మాణం పూర్తికావొస్తుం డటంతో కొద్ది నెలల క్రితమే సాయి ధన్సికతో తన ప్రేమాయణాన్ని బయటపెట్టి తన పుట్టినరోజైన ఆగస్టు 29న వివాహం చేసుకోబోతున్నట్లు ప్రకటించారు. అయితే తాజాగా ఓ ఈవెంట్‌కి హాజరైన విశాల్.. తన వివాహం కాస్త ఆలస్యం కానుందని మళ్లీ బాంబు పేల్చారు. పెళ్లి కాస్త వాయిదా వేస్తున్నామని.. కానీ ఆగస్టు 29న రెండు కీలక ప్రకటనలు చేస్తామని తెలిపారు. దీన్ని బట్టి నడిగర్ సంఘం భవన ప్రారంభ తేదీతో పాటు తన పెళ్లికి సంబంధించి కొత్త డేట్ ప్రకటిస్తారని విశాల్ ఫ్యాన్స్ భావిస్తున్నారు. పెళ్లి కోసం తొమ్మిదేళ్లు ఆగాను... మరో రెండు నెలలు ఆగలేనా? అని విశాల్ వ్యాఖ్యానించారు. విశాల్ పెళ్లి ఆలస్యమవుతున్నా ఆయన ఇంట్లో మాత్రం పెళ్లి బాజాలు మోగాయి. విశాల్ మేనకోడలు వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియోని విశాల్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. విశాల్ మేనకోడలు ఓ విదేశీయుడిని ప్రేమించి పెద్దల సమక్షంలో ఘనంగా వివాహం చేసుకున్నారు. ఈ వేడుకకు బంధువులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరైన వధూవరులన ఆశీర్వదించారు. అయితే ఈ శుభకార్యంలో విశాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

సాంప్రదాయబద్ధంగా పట్టు పంచె ధరించి వివాహానికి హాజరైన ఆయన బంధువులందరినీ ఆప్యాయంగా పలకరించారు. పెద్దవాళ్ల కాళ్లకి మొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు. అక్షింతలు వేసి వధూవరులను ఆశీర్వదించారు. జనవరి నెలలో 'మదగజరాజా' ఈవెంట్‌కి హాజరైన విశాల్.. తీవ్ర జ్వరంతో బాధపడుతూ కనీసం మాట్లాడటానికి కూడా ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఓ కార్యక్రమానికి వెళ్లి అక్కడ కళ్లుతిరిగి పడిపోయారు. దీంతో విశాల్‌కి ఏమైందోనని అభిమానులు కంగారుపడ్డారు. అయితే కొద్దిరోజులకే యాక్టివ్‌గా మారిపోయిన ఆయన సాయి ధన్సికతో తన పెళ్లి గురించి ప్రకటించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తారు.

# ఎన్టీఆర్ విశ్వరూపం.. చిన్నబోయిన హృతిక్..



యంగ్ టైగర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబినేషన్‌లో వస్తున్న మల్టీస్టారర్ 'వార్ 2'పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోన్న ఈ బిగ్ బడ్జెట్ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ విడుదల చేయనుంది. తాజా సమాచారం మేరకు కథ మొత్తం ఎన్టీఆర్ చుట్టూ తిరుగుతుందని, హృతిక్ కంటే ఎన్టీఆర్ పాత్రే చాలా పవర్ఫుల్‌గా ఉంటుందని తెలుస్తోంది. ఎన్టీఆర్ నటన హృతిక్‌ను డామినేట్ చేసిందని, టీజర్, ట్రైలర్ జస్ట్ శాంపిల్ మాత్రమేనని బాలీవుడ్ వర్గాలు వెల్లడించాయి. ఆగస్టు 14న విడుదల కాబోతున్న ఈ సినిమా ఎన్టీఆర్ అభిమానులకు డబుల్ ధమాకా ఇచ్చే అవకాశం ఉంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ , హృతిక్ రోషన్ కలిసి నటించిన మల్టీస్టారర్ యాక్షన్ మూవీ ' వార్ 2 ' విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాల్ని భారీగా పెంచేశాయి. ఇది ఎన్టీఆర్‌కి బాలీవుడ్‌లో తొలి సినిమాయే అయినా హృతిక్ రోషన్ కంటే ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకున్నాడన్న వార్త ఆయన ఫ్యాన్స్‌కి కిక్కిస్తోంది. ఎన్టీఆర్ ఏకంగా రూ.60 కోట్ల రెమ్యునరేషన్ అందుకుంటే.. హృతిక్ రోషన్‌కి రూ.48 కోట్లే ఇచ్చారట. ఈ సినిమాలో ఇద్దరు స్టార్ హీరోలు ఉండగా హీరోయిన్ కియారా అద్వానీ బికినీ ట్రీట్‌తో క్రెడిట్ మొత్తం తానే కొట్టేసింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,